# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 27, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




16లో...

## రైతుల సంక్షేమం కోసమే భూభారతి

-చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం

-గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ

-కలెక్టర్ పమేలా సత్పతి






# ఉగ్రదాడిపై మిన్నంటిన.. నిరసనలు

పర్యాటకులపై కురిపించిన తూటాల వర్షాన్ని నిరసిస్తున్న భారతీయులు

అంతట ఐక్యమైన రాజకీయ పక్షాలు

14 రకాల వీసాలను రద్దు చేస్తూ నిర్ణయం

పాకిస్తాన్ జాతీయులను గుర్తించి పంపేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

ఉగ్ర దాడిపై ఉమ్మడి జిల్లాలో మిన్నంటుతున్న నిరసనలు

**ప్రభాతవార్త, జగిత్యాల :** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు జరిపిన దాడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఇదే చర్చ కొనసాగుతుండగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుండి ప్రతి ఒక్కరు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని అంటున్నారు. ఉగ్రవాదంతో సాధించేది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధిని కాంక్షించకుండా నిరోధించే చర్యలకు పాల్పడుతున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ప్రపంచవ్యాప్తంగా స్వరాలు వినిపిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి పట్ల భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను పరిశీలిస్తే పాకిస్తాన్ పని పట్టేందుకు సిద్ధమైనట్లు అర్థమవుతుంది

ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని మినీ స్విట్జర్ ల్యాండ్ గా పేరొందిన అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీపంలో ఉగ్రవాదులు దాడులు జరిపి 26 మంది భారతీయులను మరో ఇద్దరు విదేశీయులను పొట్టన పెట్టుకున్నారు. జరిగిన సంఘటన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా దావనంలా వ్యాపించింది. ఉగ్ర చర్యను

2 లో..

# రిమాండ్ ఖైదీ మృతి

చోరీ కేసులో అరెస్ట్ చేసిన ముస్తాబాద్ పోలీసులు

అర్ధరాత్రి అపస్మారక స్థితిలోకి

హుటాహుటిన ఆసుపత్రికి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీ మృతిచెందిన ఘటన సంచలనం సృష్టించింది.రెండు రోజుల క్రితం చోరీ కేసు లో సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాబుల్లా కూలి చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఈ నెల 18 న ఐ కె పి సెంటర్ లో ట్రాక్టర్ చోరీ జరిగింది.అందులో నిందితునిగా షాబుల్లా తో పాటు అతని బావమరిది మరొకరిని ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.కోర్టు రిమాండ్ విధించడంతో కరీంనగర్ జిల్లా జైలు కు తరలించారు.జైలు లో ఉన్న షాబుల్లా 23నా అస్వస్థతకు గురి కావడంతో జైలు అధికారులు చికిత్స చేయించారు. అనంతరం షాబుల్లా ను అతని బావమరిది

### పోలీసులే సంపిండ్రు

టార్చర్ చేయడం వల్లే

కాళ్ళు పట్టుకున్న కనికరించలేదు

మృతుని భార్య ఆవేదన

రిమాండ్ ఖైదీ షాబుల్లా మృతి కేసులో ఆసక్తికరమైన విషయాలు

ఒకటే బరాక్ లో ఉంచినట్లు జైలు అధికారులు చెప్తున్నారు.అయితే శుక్రవారం రాత్రి షాబుల్లా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఎస్కార్ట్ సిబ్బంది సహకారంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే అప్పటికే అతను మృతి చెందడంతో వెంటిలేటర్ పై ఉంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబసభ్యులు చేరుకున్న తర్వాత జైలు సిబ్బంది షాబుల్లా మృతి చెందినట్లు తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.జైలు సిబ్బంది నిరక్ష్యం, పోలీస్ అధికారుల ఇంటరాగేషన్ వల్లే మృతి చెందాడని ఆరోపించారు.కుటుంబ సభ్యుల ఆందోళనతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది.జైలు అధికారులు మాత్రం

2 లో..

వార్త ఎఫెక్ట్




# ఎట్టకేలకు డీఐజీల.. నియామకం

**వార్త కథనం ఎఫెక్ట్...**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కీలక పోస్టులన్నీ ఖాళీలే అని వార్త రాసిన కథనంపై అధికారుల్లో చలనం వచ్చింది.కొత్త జోన్ లకు కొత్త చిక్కులు అని రాసిన కథనంపై సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పై వార్త ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఇద్దరు అధికారులకు పాత,కొత్త జోన్ లకు కలిపి ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు శనివారం జారీ చేశారు.రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ కు కాళేశ్వరం బాసర జోన్ ల డిఐజిగా, సంప్రీత్ సింగ్ కు రాజన్న సిరిసిల్ల,భద్రాద్రి జోన్ డిఐజిగా అదనపు బాధ్యతలు కల్పించారు

# ముష్కర మూక దాడిపై.. వెల్లువెత్తుతున్న నిరసనలు

మొదటి పేజి తరువాయి..

పిరికిపందచర్యగా పేర్కొన్నారు. పహల్గాంలో అహ్లాదకరమైన వాతావరణంలో రమనీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులు ఆదమరిచి ఉన్న వేళ ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడ్డారు. సందడిగా ఉన్న ప్రాంతమంతా ఒక్కసారిగా ఆర్తనాదాలతో దద్దరిల్లింది. ఒక్కరొక్కరుగా నేల కొరిగారు. పచ్చిక బైళ్ళు అన్ని రక్తంతో నిండిపోయాయి. జమ్మూ కాశ్మీర్లో ముష్కరుల అమానవీయ చర్యకు నాగరిక ప్రపంచం నివ్వెర పోయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద దాడిగా పేర్కొంటున్నారు. ఈ దాడిలో హైదరాబాద్, కర్ణాటక కు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల్లో భర్తను కోల్పోయిన నవవధువు దిక్కులు పిక్కటిల్లెలా ఏడ్చింది. వివాహం జరిగి ఆరు రోజులైంది. కాళ్ళ పారాణి ఆరకముందే నవ వధువు జీవితం తలకిందులైంది. నవ జంట పానీ పూరి తింటున్న సమయంలో ఒక ఉగ్రవాది దగ్గరకు వచ్చి తుపాకి గురిపెట్టి కాల్చి చంపటాన్ని చూస్తూ నవవధువు కన్నీరు మున్నీరుగా విలపించడం చూసే వారిని కంటతడి పెట్టించింది. జరిగిన సంఘటన దృశ్యాలు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసింది. అందరిని శోకసంద్రంలో పడవేసింది. పురుషులే లక్ష్యంగా ఉగ్రముకలు దాడికి పాల్పడ్డారు. భార్య పిల్లల ముందే వారిని కర్కశంగా కాల్చి చంపి వికృతానందం పొందారు. చనిపోయిన ఇద్దరు విదేశీల్లో ఒకరు నేపాల్ దేశం కాదా మరొకరు యూఏఈ. మిగిలినవారు భారతదేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు మృతి చెందినట్లుగుర్తించారు. 2019లో పుల్వామాలో సిఆర్పిఎఫ్ కాన్వాయ్ పై టెర్రరిస్టులు కాల్పులకు దిగి 47 మందిని పొట్టను పెట్టుకున్న అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే అని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో భారత దేశంలో ఉంటున్నపాకిస్తాన్ పౌరులకు 14 కేటగిరీల వీసాలను రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చింది. పాకిస్తాన్ జాతీయలకు జారీచేసిన లాంగ్ టర్మ్ దౌత్య అధికారిక విశాలకు మాత్రం మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. సార్క్ వీసాలు కలిగిన వారంతా ఈనెల 26వ తేదీలోపు భారతదేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశించింది. బిజినెస్ ఫిలిం జర్నలిస్టు ట్రాన్సిట్ స్టూడెంట్ గ్రూప్ టూరిస్ట్ తదితర వీసాలు పొందినవారు ఈ నెల 27 తేదీలోపు దేశాన్ని వీడి వెళ్లాలని పేర్కొంది. పాకిస్థాన్లోని మైనార్టీలకు ఇచ్చిన బృందయాత్రికుల వీసాలను సైతం రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక మెడికల్ వీసాలపై ఇండియాకు వచ్చినవారు ఈ నెల 29వ తేదీలోగా స్వదేశానికి వెళ్ళిపోవాలని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్వయంగా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సింధు నది నుంచి చుక్కనీరు కూడా పాకిస్తాన్కు వదిలేది లేదని భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. 1960లో సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం సింధూ జిల్లాల్లో 20!! నీరు భారత్కు 80 శాతం నీరు పాకిస్తాన్ కు చెందేలా అంగీకారం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక పాకిస్తాన్ కి ఏ రకమైన సహకారం ఇవ్వవద్దని భారత ప్రభుత్వంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకతాటిపై ఉన్నాయి. ఇది ఇలా ఉండగా ఉగ్రవాదాన్ని పోషిస్తున్నామని పాకిస్తాన్ రక్షణ మంత్రి కవాజా అసిఫ్ అంతర్జాతీయ మీడియాతో చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఉగ్రవాదమే తమ అసలు ముఖమని పాకిస్తాన్ అంగీకరించినట్లు అయింది. మూడు దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తూ వస్తుందని అంతర్జాతీయ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ రక్షణ మంత్రి పేర్కొనడం ఎంతోకాలంగా భారత్ ప్రభుత్వము చెబుతూ వస్తున్న విషయాలు నిజమని తేలాయి. పహల్గాములో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో రాజకీయ పక్షాలన్నీ ఏకమయ్యాయి. కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో జరిగిన సంఘటనను ఖండిస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలని నినాదాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులుగా నిరసనలు మిన్నంటుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉగ్రవాదాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలంటున్నారు. దేశానికే కాదు ప్రపంచ అభివృద్ధికి ఉగ్రవాదము అడ్డుగోడ అంటున్నారు. అంతా ఐక్యంగా ఉన్నప్పుడు ఉగ్రవాదాన్ని అంతం చేయవచ్చని ఇందుకు ధైర్యంతో ముందుకు సాగాలన్నారు.

కేంద్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలు నిర్ణయాలకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాయి. ప్రపంచ దేశాలు సైతం మద్దతు ప్రకటిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము పాకిస్థాన్ చర్యలను తిప్పి కొట్టేందుకు సన్నద్ధమవుతుంది. జమ్మూ కాశ్మీర్లో ఇండియన్ ఆర్మీ జల్లెడ పడుతుంది. ఉగ్రవాద స్థావరాలను పెకలించే పనిలో ఇండియన్ ఆర్మీ ఉంది. ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా పహల్గాం సంఘటన చర్చించుకోవటం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ ఆగ్రహ వేషాలతో ఊగిపోతూ ప్రతిచోట ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసనలు చేస్తున్నారు.

# రిమాండ్ ఖైదీ మృతి

మొదటి పేజి తరువాయి..

నిందితుడు ఆల్కహాలిక్ అని జైలు కు వచ్చిన తర్వాత అనారోగ్యానికి గురయ్యాడని చికిత్స కూడా చేయించినట్లు తెలిపారు.అయితే రిమాండ్ ఖైదీల ఆరోగ్యం విషయంలో సమాచారం ఇవ్వడం ద్వారా బెయిల్ మంజూరు చేసే అవకాశం ఉన్న జైలు అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తుంది.పైగా నిందితులకు శుక్రవారం బెయిల్ కూడా మంజూరు కాగా శనివారం ఉదయం బెయిల్ ఉత్తర్వులు జైలు కు అందినట్లు సమాచారం.రిమాండ్ సమయంలో పోలీసులు మెడికల్ చేయించి కోర్టు లో హాజరుపరుస్తారు.నిందితుని ఆరోగ్య పరిస్థితిపై వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు ఎందుకు క్లియరెన్స్ ఇచ్చారో అర్థం కాకుండా ఉంది.జైలు కు వచ్చిన తర్వాత అనారోగ్యానికి గురైతే డాక్టర్లు మెడికల్ సమయంలో ఎందుకు గుర్తించలేకపోవడం అనేది పోలీస్, వైద్య శాఖ సిబ్బంది పరస్పర సహకారాన్ని బయటపడుతుంది.

ఏది ఏమైనప్పటికీ బెయిల్ పై ఇంటికి వెళ్లాల్సిన వ్యక్తిని పోలీస్,జైలు, వైద్య శాఖ సిబ్బంది తిరిగిరాని లోకాలకు పంపించడంతో ఆ కుటుంబంకు తీరని ఆవేదన మిగిల్చింది.

## పోలీసులే సంపిండ్రు

వెలుగుచూస్తున్నాయి.అసలు ట్రాక్టర్ దొంగతనం కేసులో పోలీసులు అరెస్ట్ చేశామని చెప్తున్న.... కేసు నమోదు చేసినప్పుడు గుర్తు తెలియని దుండగులు అని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అయితే పోలీసులు షాబుల్లా అతని బావమరిదినీ దొంగలని ఎప్పుడు నిర్ధారించారు.ఎప్పుడు అదుపులోకి తీసుకున్నారు.ఎప్పుడు రిమాండ్ చేశారనే ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయింది.ఈ నెల 18 న అరెస్ట్ చేసినట్టు చెప్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీసులు నిందితులను అదే రోజు కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు మీడియాకు ప్రెస్ నోట్ పంపించారు.అయితే అంతకుముందే రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకొని ఇంటరాగేషన్ పేరిట చిత్రహింసలు పెట్టారని మృతుని భార్య ఆరోపిస్తోంది. పోలీసు అధికారుల కాళ్ళవేళ్ళ పడి బ్రతిమిలాడమని రెండురోజుల్లో బెయిల్ పై వస్తాడని నమ్మించి నా భర్తను నాకు లేకుండా చేశారని కన్నీటి పర్యంతమైంది. వైద్య పరీక్షలు: వైద్యపరీక్షలు చేసినసమయంలో పోలీసులు డాక్టర్ లను మేనేజ్ చేసి ఉంటారని అందుకే చిత్రహింసలు పెట్టిన విషయం బయటకు రాలేదని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.మరో వైపు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఎలాంటి గాయాలు లేవని ధ్రువీకరించడం వల్లే నా భర్త జైలుకు వెళ్లాడని చెప్తుంది.పూర్తి ఆరోగ్యంగా ఉంటే జైలు లో ఎలా అనారోగ్యానికి గురయ్యాడో కనీస సమాచారం మాకు గానీ, కోర్టుకు గానీ ఇవ్వకపోవడంపై మాకు అనుమానాలున్నాయని తెలిపింది.మృతుడికి భార్య సనా,ముగ్గురు పిల్లలు ఉన్నారు..ఇదిలా ఉంటే జైలులో చనిపోయిన ఘటనపై జైలు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ కలిసికట్టుగా పనిచేసే ఖాకీ యూనిఫాం అధికారులు ఎలాంటి సమాచారం బయటకు చెప్పకపోవడం అనుమానాలకు తావిస్తుంది..గుండెపోటుతో చనిపోయాడని జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుండగా, దీనిపై కేసు నమోదు చేసిన విషయం బయటకు చెప్పకపోవడం కూడా అనుమానాలకు మరింత బలం చేకూరుస్తుంది...

# భూ భారతి సమగ్ర చట్టంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ:

జనగామ పట్టణం లోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు ..కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సదస్సు ను ప్రారంభించారు .ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు .ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా..భూ భారతి ద్వారా.. వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు .సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ధరణి చట్టం లో అప్పీల్ వ్యవస్థ లేదని, కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలో నే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ధరణి లో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదని,కానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు పరిష్కారం దొరుకుతుందన్నారు.మే చివరి లోగ ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరిస్తరన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి.. భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణ కి సంబందించిరిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో.. ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు,సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు.తద్వార భవిష్యత్ లో



ఎలాంటి సమస్య లు రావన్నారు .పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని, దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న.. అమ్మాలన్న చాలా సులభమన్నారు .త్వరలో.. గ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందు బాటులో ఉంటారని , వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు.ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు .తెల్ల కాగితం మీద భూమి కొని రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు .దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు ప్రతిభను దేశం నలుమూలల చాటిన సాయి శివాని

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కృషి పట్టుదలతో లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తే పేదరికం జయించి లక్ష్యాన్ని సొంతం చేసుకోవచ్చని చారిత్రాత్మక ఓరుగల్లులో ఉదయించిన ఓ ఆణిముత్యం సాయి శివాని ఓరుగల్లు ప్రతిభను దేశం నలుమూలల చాటిందని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, అన్నారు. శనివారం ఖిలా వరంగల్ మండలం శివానగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయి శివాని యూపీఎస్ ఫలితాల్లో 11వ ర్యాంకు సాధించి వరంగల్ కీర్తిని దేశ నాలుమూలల చాటిందని సమాచారం అందుకున్న ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులు బిర్రు మహేందర్ మాదిగ బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు లు సాయి శివాని కుటుంబానికి చేరుకొని ఆమెను, ఆమె తల్లిదండ్రు లకు పుష్పగుచ్ఛాల న్నిచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సాయి శివాని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి ఎలాంటి శిక్షణ లేకుండా కృషి పట్టుదలతో లక్ష్యసాధనే ధ్యేయంగా నిరంతరం శ్రమించి పేదరికం జయించి భారత దేశంలో నిర్వహించిన యూపీఎస్ లో తన ప్రతిభను చాటి 11వ ర్యాంకు సాధించి వరంగల్ కీర్తిని దేశం నాలుమూలల చాటిందని కొనియాడారు. చారిత్రాత్మక వరంగల్ జిల్లా కవులు కళాకారులు మేధావులు వీర వనిత లకు, విప్లవాల వీరులకు జన్మనిచ్చిన పుణ్య భూమిగా, ఉద్యమాల పురిటిగడ్డ పేరుగాంచిన ఓరుగల్లు మహానగరంగా వర్ధిల్లుతున్న నాటి ఏకశిలా నగరం నేడు విరబూసిన విద్యాలయాలకు నిలయంగా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు గోలి సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప..రమణీయం

## మిస్ ఇండియా నందిని గుప్తా

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):



మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు పుష్పగుచ్చాలు అందజేసి వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు హరిష్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. శిల్పకళలు, సరిగమలు, నీటిలో తేలియాడ ఇటుకలు చూసి ఆశ్చర్య పోయారు. అనం తరం మాట్లాడుతూ.. రామప్ప చాలా గొప్పగా ఉందని, మరోసారి రామ ప్పను సందర్శి ంచాలని అన్నారు. వారి వెంట తహసిల్దార్ గిరిబాబు, ఎస్సై సతీష్ టూరిజం, పోలీస్, పురావస్తు, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బందీలు ఉన్నారు.

# సకాలంలో రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### -సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను కలెక్టర్ మం జూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభిం చాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# సీ.ఎం.ఆర్.ఎఫ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలోని ఏ వన్ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో శనివారం రోజున మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి ్ర, షాదీముబారక్ లబ్దిదారులకు 66,07,656 రూపాయల విలువ గల చెక్కులను, అలాగే 84 మంది సీ.ఎం. ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 20,10,000 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జూలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని హెచ్‌ఏసిఏ వద్ద కొనుగోలు, కొనరావుపేట గ్రామంలో సింగిల్ విండో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, వంటగ్యాస్, మహిళలకు మహిళా సంఘాల ద్వారా సహజ మరణానికి రెండు లక్షలు ఇన్సూరెన్స్ ను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని, రైతులకు రుణమాఫీ రెండు లక్షల వరకు అందించామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో రైతులకు ధాన్యం కటింగుల పేరుతో అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేశామని చేస్తున్నామని తెలియజేశారు. అలాగే జూలపల్లి డబుల్ రోడ్డు నిర్మాణాన్ని కాచాపూర్ నుండి నిట్టూరు వరకు త్వరలో పూర్తి చేసుకుంటామని, జూలపల్లి బ్రిడ్జి నిర్మాణం కు ఐదు కోట్లతో బిల్లు మంజూరు అయినదని పనులు త్వరలో ప్రారంభం చేస్తారని గుర్తు చేశారు. అలాగే ప్రతి పేద కుటుంబం కు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని కాక విగ్రహం నుండి అబ్బాపూర్ వరకు రోడ్డును కూడా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేవారు 600 ఫీట్ల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తక్కువ ధరకే ఇసుక, ఇటికలను అందించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ స్వర్ణలత, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, ధారబోయిన నరసింహ యాదవ్, బొజ్జ శ్రీనివాస్, లోక జలపతి రెడ్డి, కూసుకుంట్ల రవీందర్ రెడ్డి, ఏవో ప్రత్యూష, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ హమీద్ అలీ, సిరికొండ కొమురయ్య, మానుమండ్ల శ్రీనివాస్, ఈర్ల స్వామి, సొల్లు శ్యామ్, బోట్ల వెంకటేష్, దండే వెంకటేశం, కొండ్రు సంతోష్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### - కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా శనివారం కోర్కల్ గ్రామానికి చెందిన నేదురు రాజ్ కుమార్ అదే మండలంలో నర్సింహులపల్లి గ్రామానికి చెందిన దేవుడు తమ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తుండగా అటు వైపు గస్తికి వెళ్ళిన పోలీసులకు మండలంలో మల్లన్నపల్లిలో తారసపడగా వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ చక్రవర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ముద్రవేన రాజశేఖర్ (18) శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 19 న హుజురాబాద్ మండలం తోకలపల్లి గ్రామ సమీపంలో రోడ్డు డివైడర్ ను ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడ్డ ఇద్దరు యువకులను హుజురాబాద్ లో ప్రధమ చికిత్స అనంతరం రాజశేఖర్ ను హన్మకొండకు మరొక యువకుడు హరిచరణ్ హైదరాబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. కాగా రాజశేఖర్ శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రాజశేఖర్ ఒక్కడే కొడుకు కావడంతో వారసుడు లేకుండా పోయాడని ఆ కుటుంబ సభ్యులు తీవ్రంగా రోధించారు. కాగా శనివారం హుజురాబాద్ లో రాజశేఖర్ అంత్యక్రియలు నిర్వహించారు.

## అంత్యక్రియలకు వచ్చి మృతి చెందిన యువకుడు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ముద్రవేణ రాజ్ శేఖర్ శనివారం హుజురాబాద్ లో జరుగుతున్న అంత్యక్రియలకు హాజరైన హుస్నాబాద్ కు చెందిన ఇస్లావత్ వెంకట్ ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడగా తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందాడు. అంత్యక్రియలకు వచ్చి వెంకట్ మృతి చెందడంతో వచ్చినవారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## టిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్రావు

**ప్రభాతవార్త ఎలిగేడు:**

తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే రజితోత్సవ సభకు వేలాదిగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్రావు అన్నారు శనివారం ఎలిగేడులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం పిడికెడు మందితో ఏర్పడ్డ టిఆర్ఎస్ పార్టీ అంచలంచలుగా ఎదిగి కేసీఆర్ ఆమరణ దీక్షతో ఉద్యమం బలోపేతమై కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కి దక్కుతుందన్నారు అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అవుతూ తమ తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి గత పాలన చూపి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. ఆదివారం ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభకు మండలం నుండి 3000 మందిని తరలిస్తున్నామని వారు తెలిపారు కార్యకర్తలు ప్రజలు మీ మీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా ఎల్కతుర్తికి చేరుకోవాలని కోరారు ఈ సమావేశంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి బాసంపల్లి రాజేశం కవ్వం పెల్లి బాపయ్య బాసంపల్లి వినోద్ కవ్వంపల్లి నారాయణ రాజేశం గోశిక తిరుపతి నవీన్ కప్పల సతీష్ కంపెల్లి శ్రావణ్ సంపత్ నారాయణ లతోపాటు పలువురు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**తంగళ్ళపల్లి,ప్రభాత వార్త:**

తంగళ్ళపల్లి మండలం అంకుశపూర్ గ్రామానికి చెందిన కాసాని వేణు అనే యువకుడు అనారోగ్యం భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి మృతునికి మూడు సంవత్సరాల క్రితం కడుపునొప్పి రావడంతో ఆసుపత్రిలో చూపించగా అపెండెక్స్ బ్లాస్ట్ అయిందని ఆపరేషన్ నిర్వహించారు. తర్వాత మళ్లీ కడుపు నొప్పి రాగా హాస్పిటల్లో చూపించగా మళ్లీ ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా మృతుడు కడుపునొప్పిని భరించలేక తమ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వేణు మృతి చెందాడు. మృతునికి తల్లి, తండ్రి ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులలో అపశృతి

### -వలస కార్మికుడు మృతి

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేస్తుండగా కాంక్రీట్ మిషన్ నడుపుతున్న డ్రైవర్ వొల్లపు రాములు అక్కడే పని చేస్తున్న దర్ధేపల్లి గ్రామం జనగామ జిల్లాకు చెందిన జలగం ఎల్లయ్య వయసు 33 సంవత్సరాలు అను వ్యక్తి సిమెంట్ రోడ్డు నిర్మాణ లెవలింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాంక్రీట్ మిషన్ టైర్ కింద పడడంతో అది గమనించకుండా నిర్లక్ష్యంగా నడిపి ఎల్లయ్య పైనుండి ముందు టైరు ఎక్కించడంతో తలకు బలమైన గాయం అయ్యి అక్కడికక్కడే మరణించాడు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

## అనుమానస్పద స్థితిలో వివాహిత హత్య

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని మండలం లక్కేపూర్ గ్రామ శివారులో అనుమాన పద స్థితిలో వివాహిత హత్యకు గురైంది. మంథని సిఐ రాజు కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మాసు రమాదేవి 36 సంవత్సరాలు శుక్రవారం ఉద యం శెట్టిపల్లి గ్రామానికి వెళ్ళొస్తానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరి రాత్రి అయిన ఇంటికి రాకపోయేసరికి శనివారం ఉదయం పెద్దపల్లి జిల్లా మంథని మండలం లక్కేపూర్ గ్రామ శివారులో శనివారం అనుమానస్పద స్థితిలో రమాదేవి మృతదేహం ఉన్నదని ఆయన తెలిపారు. కాగా హత్యకు గురైన రమాదేవి భర్త సత్యనారాయణ అతని బంధువులు వచ్చి చూసి అతని భార్యగా గుర్తించి తన భార్యను హత్య చేసినారని తన భార్యకు పరిచయస్తుడైన లక్కేపూర్ గ్రామానికి చెందిన పండుగు మొగిలిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని మంథని సిఐ బి రాజు గౌడ్ తెలిపారు.

## హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

జమ్మూకాశ్మీర్ లోనీ పహల్గామ్ లో హింసాత్మకమైన సంఘటన ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్య వేదిక బందుకు పిలుపు ఇవ్వగా బందులో ప్రజలు, వ్యాపార సంస్థలు బందు పాటించి మద్దతు తెలిపారు. బిజెపి జిల్లా అద్యక్షులు సంజీవ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు ఎస్. కుమార్, గుర్రాల మల్లేశం, మిట్టపల్లి ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు తరువాత శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న దేశంలో అలజడి రేపడానికి కేవలం హిందువులు అనే కారణం చేత కొంత మంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్లో హిందువులను క్షుణ్ణంగా తనఖీ చేసి మరీ కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేరు మార్పు

వెన్నంపల్లి కవిత, తండ్రి సిద్ధయ్య, సాయిరాం నగర్ జగిత్యాల కాగా నా ఆధార్ కార్డులో ఆమనగంటి వసుందర భర్త అమనగంటి వేణుగోపాల్ సాయిరామ్ నగర్, జగిత్యాల, తెలంగాణ 505327 గా ఉన్నది. కావున నా పేరు ఆమనగంటి వసుంధర గా పరిగణించగలరు.

## తెలంగాణలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ గా పేరు మార్పు

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా పేరు మారుస్తూ (జి.ఓ.యం.యస్) నెం 71 హెల్త్ మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ (జీ ) డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గత ఏడాది ఫిబ్రవరి 21న రిప్రజెంటేషన్ ఇవ్వడంతో 2213/ప్లానింగ్ ఏ/2024 ద్వారా ప్రభుత్వానికి రికమెండ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పంపడం జరిగింది. ఈ లేఖలో వివరించిన ప్రకారం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవోలను రిలీజ్ చేసి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్మసిస్టుల పేరు ఫార్మసీ ఆఫీసర్ గా మార్చడంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆనందం నెలకొంది దీనికి సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి ,హెల్త్ మినిస్టర్ , హెల్త్ కమిషనర్, (టీ.జీ.పీ.ఏ) రాష్ట్ర కమిటీ కి కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఫార్మసీ ఆఫీసర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కెసిఆర్ వైఖరి ప్రకటించాలి

### -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు గురించి కేసీఆర్ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ మాట్లాతెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు రాష్ట్రం కొరకు ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని, కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు కొట్లాడినటువంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారులకు ఉందన్నారు. ఉద్యమకారులు టిఆర్ఎస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని ఉద్యమం ఉధృత్వం చేస్తున్నటువంటి సందర్భంలో ఈ కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. తద్వారా తెలంగాణ ఉద్యమకారుల ఆర్థిక స్థితిగతులపై సామాజిక జీవితాలపై ప్రభావం పడిందని,గత ఏడు సంవత్సరాలుగా రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని శంకర్ వివరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం పొందుపరచాలని కోరామని, కానీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు తమ యొక్క వైఖరి తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే సభలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని గమనించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కేసీఆర్ వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా పక్షానశంకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు,వైస్ చైర్మన్ రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, అధికార ప్రతినిధి నమపల్లి రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరి అరుముల్ల ఉమేందర్ పరకాల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు రిమాండ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం పోచమ్మ వాడ లో గత రెండు రోజుల క్రితం జరిగిన వరకట్న వేధింపుల హత్య కేసులో నిందితులు అయిన గంగాధరి తిరుపతి అతని తల్లిదండ్రులు గంగాధరి అమ్మాయి ,గంగాధరీ మల్లేశం అను ముగ్గురు నిందితులను జగిత్యాల ఎస్డిపిఓ శ్రీ డి. రఘు చందర్ శనివారం రిమాండ్ చేసి నిందితులను కరీంనగర్ జైలుకు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.వేణుగోపాల్ తెలిపారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బసవేశ్వర జయంతి రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు జగదీశ్వర్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బసవేశ్వర జయంతి కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది కమిటీ అధ్యక్షుడి నియామక పత్రాన్ని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి చేతుల మీదుగా జగదీశ్వర్ అందుకున్నారు.

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

### భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రపంచ పటంలో పాకిస్తాన్ నీ లేకుండా చెయ్యాలి అని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు.శనివారం జగిత్యాల పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు ప్రణాళికలు చేస్తోంది. పాక్ కనుమరుగు అయ్యే రోజు చాల దగ్గర్లోనే ఉందని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో హింస చోటు చేసుకోవడానికి పాకిస్తాన్ కారణం అని ఆరోపించారు.అయితే నిత్యం పాక్ మాకు ఏమీ తెలీదు, మేము అమాయకులం అని ప్రపంచాన్ని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నదని, ప్రపంచ దేశాలు మాత్రం పాక్ ఆడుతున్న నాటకాలను చూస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీ నదం, చిట్లా గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, వేముల దేవరజమ్, బందారి మల్లికార్జున్, బాషెట్టి దుబ్బరజం, కొత్తకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ గతిని మార్చే రజతోత్సవం

### కాంగ్రెస్ పాలనకు చరమ గీతం

### మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్

భీమదేవరపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

రజితోత్సవ సభ తెలంగాణ గతిని మార్చేస్తుందని సీనియర్ బిఆర్ఎస్ నాయకులుమాజీ జడ్పిటిసి వంగ రవీందర్ జోస్యం చెప్పారు. శనివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే రజితోత్సవ సభ నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ ప్రజల కష్టాలను కడతేర్చేందుకు రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిచేందుకు కెసిఆర్ కృషి ఉందని కొనియాడారు.

# కోరుట్ల వార్త

## మున్సిపల్ ఆధ్వర్యంలో తనిఖీలు.. జరిమానాలు

### ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు



**కోరుట్ల, ప్రభాతవార్త** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బార్ అండ్ వైన్స్, పర్మిట్ రూములలో పరిశుభ్రత, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు ఈరోజు తనిఖీ చేపట్టారు. తాజా ఆహారాన్ని మాత్రమే విని యోగదారులకు అందించాలని సూచించారు. నిలువ ఉంచిన ఆహారం మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్, షాప్ లకి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 8వేలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది. ట్రేడ్ లైసెన్స్ లేని వారు తొందర తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరానమెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## పహల్గాం ఘటనలో మృతి చెందిన వారికి నివాళి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రమాద వా జమ్ము కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యలో మృతి చెందిన వారికి పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఆలయ ఆవరణలో కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ యతిరాజ్యం నరసయ్య, ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఉగ్రవాదానికి ఊతం భారతీయుల ప్రాణాలను హరించిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పైడివెల్లి నరసయ్య, ఆలయ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడిగ రాములు విలువేరు విజయ్ చిట్యాల పద్మ, స్వీపర్ పద్మ, కాంగ్రెస్ నాయకుడు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో డిఎంఎఫ్ టి నిధులు నాలుగు లక్షల రూపాయలతో శనివారం రోజున గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి ఈత మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో చల్గల్ గ్రామానికి చెందిన 45 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారనిగౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్శలలో సమస్యలు దృష్టికి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారుప్రతి గీత కార్మికుడు రక్షణగా కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు కేంద్రీయ విద్యాలయం సైతం చల్గల్ లో మంజూరు చేయటం జరిగిందని పల్లె దవాఖానా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో రెండు కోట్ల తో సి సి రోడ్ ధాన్యం ఆరబోతకు ఫ్లోర్ పనులు పూర్తయ్యాయని జగిత్యాల జిల్లా లో జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారుఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత, సి ఐ సర్వేశ్వర రావ్, ఎస్ ఐ రాజేందర్ ఎఇ రాజా మల్లయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ లు కొలుమూరి దామోదర్ రావు నక్కల రాధా రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షులు అబ్బూరి మల్లేశం సీనియర్ నాయకులు బాల ముకుందం గడ్డంనారాయణరెడ్డి పెండెం రాములు గడ్డం గంగారెడ్డి పులిశెట్టి శ్రీనివాస్ పుదరి శ్రీనివాస్ పోచమల్లు గౌడ్ తిరుపతి మహేష్ వెంకటేష్ భీమ్,యల మహేష్,వేణు రంజిత్ వినోద్ కిషోర్ రాజేష్,రాజు శరత్ రావు ములసపు మహేష్ గిరి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

### జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో పెగడ పల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన నల్ల రాజిరెడ్డి, గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఈర్తి రాయ మల్లు,జగిత్యాల పట్టణం లో వాణి నగర్ కు పల్లికొండ లక్షి ్మ, గొల్లపల్లి మండలం మల్ల న్నపేట్ గ్రామానికి చెందిన గుండేటి రాజేశ్వరి ల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు.తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదు దారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనం తరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు, సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచా రణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వ నాథం, నక్క ఇంద్రయ్య, చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ,ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య, తదితరులున్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

**-వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**-జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూసోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ



ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులపై ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష ్యం అన్నారు.

# భక్త మార్కండేయ దేవాలయంలో గీత సత్సంగం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ స్థానిక భక్త మార్కండేయ దేవాలయం లో,టి. టి. డి. హిందూ ధర్మ ప్రచార పరిషద్ జగిత్యాల ఇంచార్జి ఆకుబత్తిని శ్రీనివాస్, పద్మశాలి సేవా సంగం అధ్యక్షులు భోగ చిన్న గంగాధర్, ఆలయ ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్,గీతా సత్సంగం ప్రధాన కార్యదర్శి పాంపట్టి రవీందర్,గార్ల ఆధ్వర్యంలో, భగవద్గిత శిక్షణ తరగతులు ప్రారంభించారు. భగవద్గిత శిక్షకులు గుడికందుల వెంకన్న, ఆసం ఆంజనేయులు, దీళి. గుండేటి ధనుంజయ,సామాజిక కార్య కర్త తవుటు రాంచంద్రం, విద్యార్థిని, విద్యార్థులు, మాతలు, ప్రముఖులు, ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త



# మారుమూల పల్లెటూర్లో చదువుల సరస్వతి

### -ఎంపీసీ గ్రూపు లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన తుంగూర్ బాలిక

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బాలిక మంగళ వారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామానికి చెందిన కొల్లూరి ప్రభాకర్ జయ దంపతుల చిన్న కూతురు కొల్లూరి ప్రణతి కరీంనగర్ లోనీ ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్లో చదువుతుంది. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు 994 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ప్రణతి తల్లిదండ్రులు తెలియజేశారు. మారూముల గ్రామానికి చెందిన ప్రణతి ఉత్తమ ఫలితాలు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు. ప్రణతి తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తమ కూతురు చదువుల్లో ఎప్పుడూ ముందు వరుసలో ఉండేదని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని తెలిపారు. ప్రణతి మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో ఉన్నత చదువులు చదివి మంచి ఇంజనీర్ గా ఎదిగి ఉన్నత స్థాయిలో నిలబడాలన్నది తన లక్ష ్యమని మంచి ఉద్యోగం సాధించి ఇంత గొప్పగా చదివించడానికి కష్టపడుతున్న తన తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని తాను ఒక ఆడపిల్లలా కాకుండా ఏది కావాలంటే అది కోరుకున్న చదువు చదవడానికి అనునిత్యం ప్రోత్సహిస్తూ తనకు అండదండగా నిలబడుతున్న తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా మంచిగా చూసుకుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంతటి ర్యాంకు రెండవ ర్యాంకు రావడానికి నా యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని ప్రణతి తెలిపింది. మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికీ ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువులో అకుంఠిత దీక్షతో ముందుకెళుతూ చదువుల సరస్వతిగా వెలువందుతున్న ప్రణతికి రాష్ట్రస్థాయిలో మంచి రాంగ్ సాధించినందుకు గ్రామ ప్రజలు యువత అభినందించారు.

# నలంద డిగ్రీ కళాశాల లో ఘనంగా బికాం విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నలంద డిగ్రీ కళాశాల లో 2025 లో డిగ్రీ బికం పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ కామర్స్ విద్య అనేది లోకల్ టు గ్లోబల్ గా అన్ని స్థాయిల్లో విద్యార్థులకు ఉద్యోగాలు అందించే కోర్స్ అని ఇంతమంచి కోర్స్ ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోవాలని పేర్కొంటూ ఈ క్లాసులో డిగ్రీ తోనే టీ సీ స్ కంపెనీ లో ఉద్యోగం సాధించిన నాగస్వామి అనే విద్యార్థికి జ్ఞాపిక అందజేసి అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకుఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి వారి పంచాహనిక ధ్వజారోహణ తిరుకల్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వానం పత్రికను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారిని నివాసం లో నంబి వేణుగోపాల చారి కౌశిక కలిసి అందజేశారు.



# సమ న్యాయం కోసమే న్యాయ విజ్ఞాన సదస్సు

**సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:







ప్రజలందరికీ సమ న్యాయం కోసమే అన్ని వర్గాల వారికి న్యాయ విజ్ఞానం అందించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నాం అని మెట్ పల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెటుపల్లి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ రంగానికి సంబంధించిన జడ్జీలు, న్యాయ వాదులు,పోలీసులు కూడా నిత్య విద్యార్థులే నని,ప్రతి ఒక్కరూ చట్టానికి సంబంధించిన సబ్జెక్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయ వాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నరసయ్య, కోటగిరి వెంకట స్వామి, గడ్డం శంకర్ రెడ్డి,దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై ప్రసంగించారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి వసునూరి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్,లోక్ అదాలత్ సభ్యులు వద్దేపల్లి శ్రీనివాసన్,జేడి సుధాకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్ ఐ కిరణ్ కుమార్,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం..**

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన న్యాయవాది మ్యాన నరహరి కూతురు మ్యాన ప్రహర్షిక, తెలంగాణ మైనారిటీ హైస్కూల్ లో చదువుతూ మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులని సీనియర్ సివిల్ జడ్జి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆకాంక్షి ంచారు.



## మంత్రులను కలసిన మహ్మద్ షాకీర్ సిద్ధికి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్ధికి శనివారం హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు. మంత్రులు స్పందిస్తూ పట్టణాభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడ అవసరాలు ఉన్న నిధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారని తెలిపారు

## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల అభివృద్ధి

**మున్సిపల్ కమిషనర్ టి. మోహన్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల వర్షపు నీరు వృధా కాకుండా ఉండటమే గాక,భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయాని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియం లో,డి ఆర్ సి సి సెంటర్లో చేపడుతున్న ఇంకుడు గుంతల పనులను శనివారం కమిషనర్ మోహన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..వర్షపు నీరు వృధా కాకుండా భూగర్భ జలాలు పెంచడానికి పట్టణంలో 12 ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామని,ప్రస్తుతం అంబేద్కర్ మినీ స్టేడియంలో, డీఆర్సీసీ సెంటర్లో నిర్మాణం జరుగుతుందని,మిగతా 10 ఇంకుడు గుంతలు త్వరలోనే కట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరావు,ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుపై రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణ ప్రజలు 202526 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఇంటి పన్ను ఈనెల 30 తేదిలోగా చెల్లించి,5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈఅవకాశం మూడు రోజులు మాత్రమే ఉన్నందున పట్టణ ప్రజలు వెంటనే ఇంటి పన్నులు చెల్లించి,ఐదు శాతం రాయితిని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు.

## మే డే కరపత్రం ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ మున్సిపల్ కార్మికుల సమక్షంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మేడే కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డేను ఈసారి కార్మిక హక్కుల సాధన కోసం పోరాట దీక్ష దినంగా జరుపుకోవాలని అన్నారు. ఈసారి జరుపుకోనున్న మే డేను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల వ్యతిరేక పోరాట దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పి.సునీత, లక్ష్మయ్య, పెగడపల్లి లక్ష్మణ్, రాణి, దేవమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు చోటివ్వద్దు

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వరి కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం చూసేటప్పుడు,తూకం వేసేటప్పుడు ఎలాంటి అవకతవకలకు చోటివ్వకుండా, నిష్పక్షపాతంగా కొనుగోళ్ళు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మెట్ పల్లి మండలం లోని బండలింగాపూర్ గ్రామంలోని పిఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా,సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలని,అలాగే,ట్యాబ్ ద్వారా డేటా ఎంట్రీ,లారీ ట్రిక్ సెట్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతి రోజు తరలించే లారీలు,వచ్చిన ధాన్యం బస్తాల సంఖ్య తదితర వివరాలు సరిగ్గా నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయం, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్,తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రానున్న 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో పెహల్గాం లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతి యుత వాతావరణంలో ప్రజలను. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షి ంచి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతిచెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మేన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అంద మారుతి బాపూజీ ఇబ్రహీంపట్నం మండల ప్రెసిడెంట్ సాగర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జాఫర్ బ్రైండ్ల శ్రీకాంత్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపల్లి గణేష్ గౌడ్ నాగరాజ్ మొగలి రాజేందర్ కోరే రాజ్ కుమార్ చౌదరి తదిరితులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

**భారత్ సురక్ష సమితి నాయకులు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రపంచ పటంలో పాకిస్థాన్ నీ లేకుండా చెయ్యాలి అని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు.శనివారం జగిత్యాల పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు ప్రణాళికలు చేస్తోంది. పాక్ కనుమరుగు అయ్యే రోజు చాల దగ్గర్లోనే ఉందని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో హింస చోటు చేసుకోవడానికి పాకిస్థాన్ కారణం అని ఆరోపించారు.అయితే నిత్యం పాక్ మాకు ఏమీ తెలీదు, మేము అమాయకులం అని ప్రపంచాన్ని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నదని, ప్రపంచ దేశాలు మాత్రం పాక్ ఆడుతున్న నాటకాలను చూస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీ నదం, చిట్లా గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, వేముల దేవరజమ్, బండారి మల్లికార్జున్, బాషెట్టి దుబ్బరాజం, కొత్తకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు..

సిరిసిల్ల వార్త

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం.**

**.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ కు భూమి పట్టం తప్పనిసరి**



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు 30 రోజుల లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ సమయంలో తప్పనిసరిగా భూమి పటం అందుబాటులో ఉండాలని, మండలాల్లో లైసెన్స్ సర్వేయర్ల ద్వారా భూమి మ్యాప్ తయారు చేస్తేనే రిజిస్ట్రేషన్ మెడిటేషన్ జరిగేలా చట్టంలో వ్యవస్థ కల్పించామని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్లవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఒటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహశీల్దార్ జయంత్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావసభ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రజితోత్సవ సభన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావసభన ప్రజలకు కెసిఆర్ తెలపాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు 15 నెలల క్రితం ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ కు మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడా, జాతీయ పార్టీ అధ్యక్షుడు అని అన్నారు. తెలంగాణ లో 10 సంవత్సరాల అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను నెరవేర్చక నిరుద్యోగుల మోసం చేసినందుక, దళితులకు మూడెకరాల స్థలం, దళిత బంధు, బీసీ బంధు ఇవ్వనందుకు రాజితోత్సవ సభలు నిర్వహించుకుంటున్నారా తెలపాలన్నారు. కాళేశ్వరం , మిషన్ కాకతీయ, స్కీముల పేరుతో స్కాములు చేసిన డబ్బుతో ఆవిర్భావ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రజిత ఉత్సవ సభ అయిన తర్వాత హరీష్ రావు పార్టీ నుండి బయటకు వస్తాడని ప్రచారం జరుగుతుందన్నారు. కేటీఆర్ నాడు అధికార కుర్చీ కోసం నేడు పార్టీ అధ్యక్ష స్థానం కోసం ఎదురుచూస్తున్నాడని అన్నారు. పార్టీ ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీ తెలియజేసిన తర్వాతనే సభను వెళ్లాలని అన్నారు. ప్రతిపక్షంలో నాయకుడిగా ఉండి అసెంబ్లీ సమావేశాలకు ఈనాడు ప్రజల సమస్యలపై మాట్లాడడానికి రాలేని నాయకుడు అన్నారు. ప్రతిపక్ష నాయకుని హోదాలో కూడా ప్రజలకు సేవ చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదని ప్రకాష్, కాముని వనిత, వేలిముల స్వరూప, గౌతమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దారుల్లో ధాన్యపు రాసులు ఇబ్బందుల్లో వాహనదారులు



ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మీద రైతులు పోసిన వరి ధాన్యం కుప్పల వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు. మండలములోని కంది కట్కూరు,పొత్తూరు గ్రామ శివారులో రోడ్డుకు ఇరు వైపులా వడ్ల రాసులు దర్శనమిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రాత్రి సమయాల్లో మాత్రం చిన్న వాహనాలకు వచ్చే వెలుతురు తక్కువ కావడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నట్లు వాహన దారులు పేర్కొంటున్నారు. రోడ్లపై దాన్యాన్ని ఆరపోయడం తగదని చెప్పే అధికారి కరువయ్యాడు.ప్రతి యేటా ఇదే తంతు జరుగుతుంది.వాతావరణ పరిస్థితులను బట్టి రైతన్న దారికి ఇరువైపులా అనుకూలంగా ఉంటుందని భావిస్తూ దాన్యాన్ని ఆరబోస్తున్నాడు. దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా వరి ధాన్యం చుట్టూ రోడ్డుపై బండ రాళ్లు పెట్టడం వల్ల రాత్రిళ్ళు కానరాక ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సీజన్ లో రైతులకు ఇదే తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం కనీసం రైతులకు కల్లాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో లేదు. ఇప్పటికైనా అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని వాహన దారులు కోరుతున్నారు.

## పల్లెల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

తంగళ్ళపల్లి,ప్రభాత వార్త..



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి అధికారులు వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు.లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ఇండ్లు నిర్మించుకోవాలని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు విన్నవించి గ్రామంలోని అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానని కాంగ్రెస్ నేత మాందాటి తిరుపతి యాదవ్ పేర్కొన్నారు.ఈ సర్వేలో హౌసింగ్ ఏఈ,గ్రామ పంచాయతీ కార్యదర్శి,పలువురు లబ్ధిదారులు ఉన్నారు..

## కెమిస్ట్రీ విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బిక్నూర్ ఎమ్మెస్ఎన్ ఫార్మసిటికల్ ఆధ్వర్యంలో ఈనెల 29న గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు జరగనున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రీ సబ్జెక్టు కలిగి ఉండి, 2021 నుండి ప్రస్తుతం చదువుతున్న 20242025 బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు అర్హులని తెలిపారు. అదేవిధంగా ఈ ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయిన వారిని "జూనియర్ ఎగ్జిక్యూటివ్ "అని పిలుస్తూ, సంవత్సరానికి రెండు లక్షల పదివేలు నుండి, రెండు లక్షల 50 వేల వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు అందించనున్నట్లు వివరించారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు బయోడేటా ఫామ్, అర్హతల సర్టిఫికెట్లు, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇట్టి ఉద్యోగ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8328383285. డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ అధ్యాపకులను సంప్రదించాలని తెలిపారు

## సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం

**కలెక్టర్ సందీప్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతం తో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్ మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్రయించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు

## కుటుంబ సభ్యులకు కేకే పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ కుటుంబ సభ్యులను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి శనివారం సాయంత్రం పరామర్శించారు. హమీద్ సహోదరుడు ఎండి జావిద్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేకే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్స హనుమాన్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్, యూత్ అధ్యక్షులు గంగి స్వామి, డైరెక్టర్ మల్యాల రాజేశ్వర్, శంకర్, మెడ భాస్కర్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్, తాజుద్దీన్, ప్రసాద్, గణేష్, అంజయ్య, ఎల్లారెడ్డి బూదయ్య, జంగం రాజు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గంగిపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం...

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. గ్రామంలోని



470 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు మండల పశు వైద్యధికారులు డా .అరవింద్ రెడ్డి, డా.సుష్మిత తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవుల్లా, విజయలక్ష్మి ,మమత ,సంధ్యా రాణి,కిరణ్ ,కనకయ్య ,అనిత,పోచయ్య, రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ,కుమార్ ,అరుణ్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నివాళి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజమ్మూ కాశ్మీర్



పహల్గామలోని పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు దాడుల ఘటనలో చనిపోయిన పర్యాటకులకు కొవ్వొత్తులతో కరీంనగర్ లోని కమాన్ సర్కిల్ దగ్గర నివాళులు శనివారం అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెద్ది విజయ్ భాస్కర్, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షుడు కంకణాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కార్యదర్శి అప్రోచ్ కాజా పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబాన్నికి అండగా నిలిచారు...

### రూ.43 వేల ఆర్థిక సహాయం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల అనిల్ అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం 2002 03 పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు మృతి చెందిన అనిల్ కుటుంబాన్ని పరామర్శించి అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. మృతి చెందిన అనిల్ కు భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నాడు. రూ. 43 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మృతుని భార్య కు తోటి స్నేహితులు అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బోడ అశోక్, అంకల్, కందుకూరి బాబు, వి. శ్రీకాంత్, సిరిసిల్ల అశోక్, ఉండింటి రాము కుమార్, ఉండింటి ప్రశాంత్, బొల్లం నరేందర్, పిండి సందీప్, తాళ్ల పెల్లి సంపత్,



## అచీవర్స్ పాఠశాల వార్షిక ఫలితాల విడుదల

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ అచీవర్స్ పాఠశాల వార్షిక ఫలితాల విడుదల, అవార్డుల ప్రధానోత్సవం శనివారం జరిగింది. 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఫలితాలను ప్రకటించి, అందులో అత్యున్నత స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బంగారు, వెండి, కాంస్య పతకాలు



అందించి వారిని సత్కరించడం జరిగింది. అంతేకాకుండా విద్యాసం వత్సరంలో ఐఐటీ విద్యల్లో, ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు, భవిష్యత్తులో ఇంకా పట్టుదలతో చదవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రస్తుత సమాజంలో తమ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు.

## లలితాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే...

మానకొండూర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, మానకొండూర్ ఎంపీడీవో వరలక్ష్మి గ్రామంలో ఇంటింటా సర్వే శనివారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు



ఇందిరమ్మ పథకం ద్వారా లలితాపూర్ గ్రామానికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని దశలవారీగా డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ సర్వే లో భాగంగా నిరుపేద కుటుంబాలను గుర్తించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి జీవిత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి...

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్..

మానకొండూర్, ప్రభాతవార్త :

ఈనెల 27న వరంగల్ జిల్లా, ఎల్కతుర్తి మండలంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను సక్సెస్ చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం మండలం ఊటూర్, వెల్ది, లక్ష్మీపూర్, లింగాపూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా చలో వరంగల్ పోస్టర్ ను జీవి రామకృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ.. నేడు ఆదివారం జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో బి ఆర్ఎస్ కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎద్ల సుగునాకర్, ఎనగందుల సుదర్శన్, రామంచ గోపాల్ రెడ్డి, సిరికొట్టి రాజేందర్, రుద్రవరం సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో ఎయిర్ ఫోర్స్ అథారిటీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో ఎయిర్ ఫోర్స్ అథారిటీ ఉన్నట్లు తెలుస్తోంది. రామగుండంలో ఎయిర్ పోర్ట్ నిర్మించాలని స్థల సేకరణపై రీ సర్వే చేయాలని గత పది రోజుల క్రితం కేంద్ర పౌర విమానయానా శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎయిర్ ఫోర్స్ అథారిటీ శుక్రవారం ఎయిర్పోర్ట్ భూములను పరిశీలించారు.



గతంలో సమర్పించిన భూ రికార్డుల ఆధారంగా ఆ స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని రైల్వే ట్రాక్ రాజీవ్ రోడ్డు కనెక్టివిటీ, ఇరువైపులా పట్టణాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. అక్కడి నుండి బసంత్ నగర్ ఎయిర్పోర్ట్ భూములు పరిశీలించారు. ఎయిర్పోర్ట్ నిర్మాణం ఎంతో అవసరం కాగా అంతర్గాం, బసంత్ నగర్ కేంద్రాల్లో దానిని ఎక్కడ నిర్మిస్తారనే ల్యాండ్ మార్క్ వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఏఏఐ అధికారులు తీసుకు వెళ్లామన్నారు. అతి త్వరలో ప్రతిపాదిత స్థలాన్ని గుర్తించి ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు దిశగా అడుగులు వేయనున్నట్లు సమాచారం. రామగుండం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ చేస్తే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు జగిత్యాల జిల్లా వాసులకు సేవలు అందుబాటులోకి!! రానున్నాయి. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడం తో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. భూములను పరిశీలించిన వారిలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ల్యాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గాం తహశీల్దార్ రవీందర్ పటేల్ ఉన్నారు.

## టీజీఈ జెఏసి జగిత్యాల జిల్లా చైర్మన్ గా మిర్యాల నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త.

తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, , పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జెఏసి) జగిత్యాల జిల్లా చైర్మన్ గా మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కన్వీనర్ గా కందుకూరి రవి బాబు ఎన్నికయ్యారు. రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ ల ఆదేశానుసారం... శనివారం టీజిఇజేఏసీ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశము నిర్వహించుకోగా... జిల్లా చైర్మన్ గా మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ గా కందుకూరి రవి బాబు మరియు జిల్లా కర్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవటం జరిగినది.కోచైర్మన్ లు గా ఎండీ. వకీల్, శంకర్, చంద్రయ్య, శ్రీనివాస్, రామ్ రెడ్డి, గంగరాజం, హరి అశోక్ కుమార్, సురేష్, గంగ నర్సయ్య, శ్యామ్ సుందర్, రామ్ చంద్రం, జితేందర్ రెడ్డి, డిప్యూటీ కన్వీనర్ లు గా ఆనంద రావు, అమరేందర్ రెడ్డి, మామిడి రమేష్, మహేష్, కో కన్వీనర్ లు గా అమర్నాథ్ రెడ్డి, వేణు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, హరి కిరణ్, నరేందర్, సతీష్, ఫైనాన్స్ సెక్రటరీ సాహెద్ బాబు, జాయింట్ సెక్రెటరీలు గా మహమూద్, అశోక్, రాజేందర్ రెడ్డి, మమత, రచన, జాముస రాణి, ఇ సి మెంబర్లు గా శ్రీనివాస్ స్వామి, రవీందర్, సుగుణకర్, మధుకర్, రాజేశం, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. అనంతరం రాష్ట్ర కమిటీ తెలిపిన 57 అంశాల ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన కార్యచరణ ప్రకారంగా జిల్లాలో కూడా ఉద్యమాలు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



## భవిత సెంటర్లకు గ్రాండ్ లుక్ వచ్చేలా తీర్చిదిద్దండి

### పిల్లలకు ఏ ఇబ్బందులు రావద్దు

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా క్రియేటివిటీనీ ప్రదర్శించి ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్లోని ముక్రాంపురంలో ఉన్న భవిత సెంటర్ ను శనివారం కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో 16 భవిత సెంటర్ లను ఆధునీకరిస్తున్న నేపథ్యంలో అధికారులకు దేశానిర్దేశం చేశారు. భవిత సెంటర్ లను ఏ విధంగా తీర్చిదిద్దాన్నారు. ఏ ఏ పనులు చేపట్టాలి.. పిల్లలకు ఆకట్టుకునేలా ఆధునీకరించే పనులు చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముక్రంపుర లోని భవిత సెంటర్ ను మొదట ఒక మోడల్ గా గ్రాండ్ లుక్ ఉండేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ పిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా భవిత సెంటర్లు దోహదపడాలని, ఆ విధంగా వాటిని తయారు చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వారికి చదువుపై మంచి ఆసక్తి కలిగించేలా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొందించేందుకు అన్ని విధాలా వారికి అధికారులు తోడు నీడగా ఉండాలని పేర్కొన్నారు. వారిని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని, అందుకు భవిత సెంటర్ల సిబ్బంది నిరంతరం పాటుపడాలని సొంత బిడ్డల్లాగా వారిని చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. జిల్లాలోని 16 భవిత సెంటర్లను ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆయా సెంటర్ల అభివృద్ధి కోసం తాము నిరంతరం ముందుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసి డివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్రంలోనే మాడల్ గా నిలవాలి

### క్రీడాకారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దండి

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూలు రాష్ట్రంలోనే మాడల్ గా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో ఉన్న రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ అధికారులకు అభివృద్ధి పనులపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. స్పోర్ట్స్ స్కూల్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్కూల్లో క్రీడాకారులను ఆకట్టుకునేలా మొక్కలు నాటాలని, అదేవిధంగా ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ దగ్గర మొక్కలు నాటించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూలు క్రీడాకారులకు తలమానికంగా నిలుస్తుందని, అందుకు తగ్గట్లు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ స్పోర్ట్స్ స్కూలు మాడల్ గా అత్యుత్తమంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం ఎల్లవేళలా సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తారని, ఇందుకు వారిని ఆ రంగంలో ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా స్పోర్ట్స్ స్కూల్ ను తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పిఆర్ డిఈ జనార్ధన్ పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ శిబిరాన్నిసందర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించేటువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షి ంచాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్..

*మానకొండూర్,రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఊటూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి ఉషాకోయిల లక్ష్మణ్ తల్లి ఉషాకోయిల లచ్చవ్వ ఇటీవల మృతి చెందింది. శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగునాకర్, మాజీ గ్రామ సర్పంచ్ లు ఎనగందుల సుదర్శన్, రామంచ గోపాల్ రెడ్డి, గ్రామ నాయకులు సిరిశెట్టి రాజేందర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఎల్కతుర్తి సభకు తరలిరండి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి వద్ద ఆదివారం నిర్వహించనున్న సభకు మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ప్రతీ గ్రామానికి బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భోజనం, నీటి వసతి ఉంటుందని చెప్పారు. ఎండలు ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తున్నమన్నారు. ప్రతీ గ్రామం నుండి పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. పోలాల కోతలను సైతం వాయిదా వేసుకుంటున్నారని చెప్పారు. కార్యకర్తలను ఇంటి నుండి తీసుకెళ్ళి తిరిగి ఇంటికి భద్రంగా తీసుకొచ్చే బాధ్యతను గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు చూసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ ఇప్పటికే అన్ని గ్రామాల నాయకులకు దిశా నిర్దేశనం చేశారని, తాము కూడా సమయానికి సభకు చేరుకునేలా ప్లానింగ్ చేస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో పొద్దున నుండే ఫాలోఅప్ చేసి సభకు పెద్ద సంఖ్యలో శ్రేణులను తరలిస్తామన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ పేద ముస్లింలకు వరం.

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరా చారి..

*మానకొండూర్,, ప్రభాత వార్త:*

బిజెపి పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ మండల కార్యాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, బిజెపి జిల్లా కార్యదర్శి సి.హెచ్ నరసింహ రాజు పాల్గొని మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ముస్లిం వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా చట్ట సవరణ



రూపొందించారని తెలిపారు ఇకనుండి వక్ఫ్ బోర్డు ద్వారా ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే కోర్టులకు వెళ్లే విధంగా చట్ట రూపకల్పన చేపట్టారు. వక్ఫ్ ఆస్తులను కేవలం కొన్ని వర్గాలకే లబ్ధి ఉండేదన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిం యేతర సభ్యులను కూడా ఇద్దరు వ్యక్తులను జోడించడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ముస్లిం మెప్పు కోసం పని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మియాపురం లక్ష్మణాచారి, నాయకులు మార్కొండ రమేష్ పటేల్, ఎదులాపురం అశ్విన్ తేజ, పోచంపల్లి శ్రీనివాస్, మీసా రమణయ్య, గాడిచర్ల భూమయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మాచర్ల కోటేశ్వర్, మంద శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, పిట్టల అజయ్, తంగళ్ళపల్లి సంపత్, నందగిరి బలరాం, కొండ్ర వరప్రసాద్, వైద వైదిక రావు, పుడిచెర్ల మహేందర్, బండి మహేష్, మాదాసు కుమారస్వామి, కమటం సతీష్,మియాపురం ఫణీంద్ర చారి, వంగల విష్ణు, రమణాచారి, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ శనివారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో 81మంది లబ్ధిదారులకు సుమారు 21,73,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ మహా సభను విజయవంతం చేయండి

వీణవంక, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నేడు జరిగే బిఆర్ఎస్



రజితోత్సవ మహసభను విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాల కిషన్ రావు, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాడ వనమాల సాధవ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లు శనివారం కోరారు. ఈ సభకు వీణవంక మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, కర్షకులు, కార్మికులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

# వంగపల్లిలో ట్రాక్టర్ ప్రమాదం...

## -- 5 గురు కూలీలకు తీవ్ర గాయాలు

## -- ఎంజీఎంకు తరలింపు

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ట్రాక్టర్ డబ్బా బోల్తా పడి ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం





ఆసుపత్రికి తరలించారు. వివరాల ప్రకారం... కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన 19 మంది కార్మికులు ట్రాక్టర్ లో అదే గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్ళగా పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ డబ్బా అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ఉన్న కూలీలను వెంటనే కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 19 మంది కూలీలలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కూలీలకు డాక్టర్ వరుణ్ కుమార్, వైద్య బృందం ప్రథమ చికిత్సను అందించారు. తీవ్రంగా గాయపడిన 5 మంది కూలీలను మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ సహకారంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని వంగపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోడేటి బిక్షపతి పరామర్శించారు.

# ఆకాశరామన్న ఉత్తరాలపై బాధితులు సిఐ కి ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ సొమ్మును ఆలయ కమిటి అధ్యక్షుడు సిరిమల్లె జయేందర్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్ లు స్వాహా చేశారని, ఆధారాలతో నిరూపిస్తామని వారిని హెచ్చరిస్తూ ఇటీవల ఆరోపణలతో కూడిన ఆకాశ రామన్న ఉత్తరాలు రాసిన వారిని గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటి అధ్యక్షుడు సిరిమల్లె జయేందర్, ఆలయ కమిటి కార్యదర్శి ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్ లు శనివారం జమ్మికుంట సిఐ వరంగంటి రవి కి ఫిర్యాదు చేశారు. ముగ్గురు దొంగలు కలిసి ఈ నీచమైన పని చేశారని, ఆధారాలు సేకరిస్తున్నామని ఫిర్యాదులో తెలిపారు. వారి నిజస్వరూపం బట్టబయలు చేసి ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించాలని వారు ఫిర్యాదులో సిఐ ని కోరారు.



# నిబంధనలు ఉల్లంఘించిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

## -- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: నిబంధనలను ఉల్లంఘించి పంచాయతీ కార్మికుల పేర్లను ఆన్‌లైన్ లో నమోదు చేస్తున్న కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఇల్లందకుంట మండలంలోని



శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుని పేరును ఆన్‌లైన్ లో నమోదు చేయకుండా, తాత్కాలికంగా నియమించుకున్న కార్మికుడి పేరును ఆన్‌లైన్ లో నమోదు చేయడం వెనుక పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆయన తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికుడి పేరును నమోదు చేయకుండా, ఆ గ్రామపంచాయతి కార్యదర్శి నిబంధనలు ఉల్లంఘించారని, దీనిపై కార్మికుడికి న్యాయం చేయాలని, శనివారం ఇల్లందకుంట ఎంపిడివో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై వెంటనే తగు విచారణ జరిపి కార్మికునికి న్యాయం చేయాలని కోరారు. కార్మికునికి న్యాయం చేయనట్లయితే జిల్లా కలెక్టర్ కి, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా కమిటి సభ్యులు కొత్తూరు మల్లయ్య, కార్మికుడు పర్లపెల్లి మల్లేష్ లు పాల్గొన్నారు.

# దాతల దాతృత్వం

బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి గ్రామంలో పేద కుటుంబం అయిన మ్యాన రమేష్ అనారోగ్యంతో గత వారం రోజులుగా కరీంనగర్ లోని హాస్పిటల్ లో



ఐసియు లో చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 62 మంది దాతలు రూ. 48,116 వారి కుటుంబానికి హాస్పిటల్లో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన అందరికి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజసేవ సంఘం అధ్యక్షులు బిల్లా మల్లేశం, ఉపాధ్యక్షులు భీమనాథుని రమేష్, క్యాషియర్ వాసాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిరిపురం ఉపేందర్, కార్యవర్గ సభ్యులు బిల్ల రమేష్, సభ్యులు తడక రామానూజంలు పాల్గొన్నారు. కాగా రమేష్ మాములు పరిస్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## -- ఏఐఎస్ఎఫ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలో శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ కోరారు. శనివారం హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పేరుతో 2023-24 విద్యా సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పాఠశాల అంటే శ్రీ చైతన్య అని మా పాఠశాలలో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతు పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోక పోవడం ఏంటని అన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ కాకతీయ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాపెల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.




హుజూరాబాద వార్త

# కమలాపూర్ మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు నేడు అర్హత పరీక్ష

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నేడు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు కమలాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. జి. అనిత తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాల కోసం అవకాశం ఉందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతిలో ప్రవేశాలకు అర్హత పరీక్ష నిర్వహించబడునని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి పదో తరగతిలో ప్రవేశాలకు అర్హత పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్లకు సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రం వద్ద ఉండాలని సూచించారు.

# బదిలీ అయిన న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ కోర్టులో న్యాయమూర్తులుగా పనిచేసి బదిలీ పై వెళ్తున్న పాలడుగుల అలేఖ్య, గేదెం స్వాతి లను శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్, మొదటి అదనపు మేజిస్ట్రేట్ పద్మ సాయి శ్రీ, బార్ అసోసియేషన్ హుజురాబాద్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షుడు నూతాల శ్రీనివాస్, మహిళా ఈసీ మెంబర్ శిరీష, గ్రంథాలయ కార్యదర్శి చౌడమల్ల భాను కిరణ్, సీనియర్ న్యాయవాదులు కేసరి శేషయ్య, కంకణాల భగవాన్ రెడ్డి, కే. విజయ రెడ్డి, వీరసేన రెడ్డి, సమ్మిరెడ్డి, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల కోసం సర్వే

చందుర్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త: చందుర్తి మండల కేంద్రానికి 71 ఇందిరమ్మ గృహాల మంజూరు కాగా అధికారుల శనివారం సర్వే చేపట్టారు. ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు, చందుర్తి ఎంపీడీవో ప్రదీప్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే చేపట్టారు, ప్రభుత్వ ఆదేశం మేరకు ఇందిరమ్మ గృహాల కోసం సర్వే చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

# శాంతి భద్రతలను రక్షణే మాబ్ ఆపరేషన్ ముఖ్య లక్ష్యం

## పెద్దపల్లి డిసిపి కరుణాకర్
## మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



శాంతి భద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యమని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని వన్ టౌన్, రామగుండం సర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి,



శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి వివరించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది, ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారు, అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్‌లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్‌అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షి ంచుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం, అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీలు సివిల్ సిబ్బందితో ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని ఎస్ఐలు రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గాం ఎస్ఐ వెంకటే, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అవినీతిని సహించేది లేదు

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:
ఇందిరమ్మ ఇండ్లలో అవినీతిని సహించేది లేదని, ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రెండు ట్రాక్టర్లు, 4 చెత్త ట్రాలీలను 15 వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేయగా, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘానికి అందించిన ఆటోను, మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్కూల్ డ్రెస్ల మేకింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు చీరలను మహిళలకు అందించడం జరుగుతుందని, గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు ఉపయోగించడానికి వీలు లేకుండా ఇచ్చారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుల్తానాబాద్ మండల మహిళా సమైక్యకు ఒక బస్సు ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరి ఇచ్చిందన్నారు. బస్సును ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు గత ప్రభుత్వం రద్దు చేసిన బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించనున్నట్టు చెప్పారు. పేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే గట్టేపెల్లి నుండి సుల్తానాబాద్ కు కొత్త పైప్ లైన్ మరియు



పట్టణంలో మంచినీటి ట్యాంకులను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరి మహేందర్, గాజుల రాజ మల్లు, దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్ , అధికారులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సమ్మిట్‌లో కనీస వేతన సలహా మండలి చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త:
హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవాటెల్‌లో జరిగిన భారత్ సమ్మిట్ 2025లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొనడం గర్వకారణమని, కొత్త బహుళ పాక్షికతను ఆవిష్కరించడంఅనే అంశంపై నిర్వహించిన శక్తివంతమైన ప్యానల్ చర్చలో భాగస్వామిగా ఉండటం సంతోషం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచంలోని 100కి పైగా దేశాల నుండి ప్రతినిధులు హాజరై, మారుతున్న ప్రపంచ వ్యవస్థలో గ్లోబల్ గవర్నెన్స్ పాత్రపై సమగ్ర చర్చలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర మంత్రులతో కలిసి ప్రపంచ రాజకీయ మార్పులపై, భారతదేశం చేపడుతున్న నాయకత్వ పాత్రపై అభిప్రాయాలు పంచుకున్నట్లు చెప్పారు. భారత్ సమ్మిట్ 2025 ప్రపంచ మాందలిక వేదికపై భారతదేశం తన గొప్ప సామర్థ్యాన్ని, సహకార దృక్పథాన్ని ప్రదర్శించేందుకు ఒక కీలకమైన మైలురాయిగా నిలిచిందని, అలాగే ప్రపంచ అభివృద్ధిలో




భారతదేశం పాత్రను కొత్త దశలకు తీసుకెళ్లేందుకు ఈ సమ్మిట్ ఉపయుక్త వేదికగా నిలిచిందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# ధర్నాను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:
ఈ నెల 29న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలుకై జిఎం కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎస్‌సిసి డబ్ల్యూయు (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టి యుల జాయింట్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు కోలిం డియా వేతనాలు, లీవులు, పండగ సెలవులు, ఈఎస్ఐ వైద్యం, ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను ఇవ్వాలని, నర్సరీ, సులబ్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వైద్యం, బోనస్ కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ సీనియారిటీ ప్రకారంగా డిసిగ్నేషన్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ కోల్ బెల్ట్‌లోని 11 డివిజన్ల జిఎం ఆఫీస్‌ల ముందు ధర్నాలకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ధర్నాలలో కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు సారయ్య, అనిల్ రెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు ఐ.కృష్ణ, ఈ.నరేష్, ఐ.రాజేశం తదితరులు పాల్గొన్నారు.






# 28 నుంచి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా కాలనీలోని సెక్టార్3 సింగరేణి పాఠశాలలో ఈ నెల 28 నుంచి వేసవి సెలవుల్లో సింగరేణి ఉద్యోగుల, పరిసర ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను నిర్వహించునట్లు జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల, పరిసర ప్రాంతాల్లో నివసించే 8, 9, 10 తరగతుల, ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు తమ ఆధార్ కార్డ్ జిరాక్స్‌తో సింగరేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సుందర్ రావుని సంప్రదించాలని తెలిపారు.

# రాష్ట్రపతి గైడ్ అవార్డుకు అర్హత సాధించిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు పోలవేని విష్ణు ప్రియ, అల్లెంకి మహాలక్ష్మి, 10వ తరగతి విద్యార్థిని కొత్తపల్లి వైశాలి, 8వ తరగతి విద్యార్థిని నేరెళ్ళ లాస్య ప్రియలు రాష్ట్రపతి గైడ్ అవార్డుకు అర్హత సాధించారు. హైదరాబాద్ జీడిమెట్లలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనింగ్ సెంటర్‌లో జనవరి 6 నుంచి 10 వరకు నిర్వహించిన రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్‌లో గాయత్రి విద్యానికేతన్‌కి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి గైడ్ అవార్డ్‌కు అర్హత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసిన గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్రపతి గైడ్ అవార్డ్‌కి అర్హత సాధించిన గైడ్స్ విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ స్రవంతి పాల్గొన్నారు.

# వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా నిర్వహించి నందుకు వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం అభినందించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజేరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పెండిక్స్‌తో బాధ పడుతుందని, శుక్రవారం ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్‌ను సంప్రదించగా ఇది అప్పెండిక్స్ అని తెలిపారని, ఈ క్రిటికల్ కండిషన్‌లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఈ నెల 25న రావడం జరిగిందని, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని, ఈ నెల 26న డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ అమరసింహ రెడ్డి, డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవానీలు ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# సైనిక్ విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలి

**ఎన్డీఏ, జేఈఈ ఫలితాలలో మరింత ప్రతిభ కనబరచాలి**
**సివిల్ సర్వీసెస్ కస్టమ్స్ రెవెన్యూ లో రాణించాలి**
**గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని**

**చొప్పదండి ప్రభాతవార్త,** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో అత్యంత ప్రతిభ కనబరచాలని గురుకుల కార్యదర్శి అలుగు హర్షిని అన్నారు ఈమేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో గత రాత్రి బస చేసి విద్యార్థు లతో ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడారు సైనిక విద్యార్థులు ఎన్డీఏ జేఈఈ సివిల్ సర్వీసెస్ రెవెన్యూ కస్టమ్స్ తదితర రంగాలలో అగ్రగామిగా నిలిచి సొసైటీకి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.బస సమయంలో అన్ని కార్యకలాపాలను నిశితంగా పరిశీలించారు 26 నాఉదయం 05:30 గంటల నుండి ప్రారంభమైన పలు ఏమి సార్ మాట్లాడు సార్ కోర్సు, డ్రిల్, శారీరక శిక్షణ, ట్రెక్కింగ్ వంటి అన్ని ఉదయం కార్యకలాపాలలో వారు చాలా చురుకుగా పాల్గొన్నారు బాక్సింగ్ వ్యాయామాలు , పోటీలలో స్వయంగా పాల్గొనడంతో పాటు రెజ్లింగ్ పోటీలను చూశారు, వారుటీనేజ్ బాక్సర్ లాగా తన స్టామినాను నిరూపించుకున్నారు. కార్యదర్శి క్యాడెట్లతో మాట్లాడారు రాబోయే ఎన్డిఎ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంలో వారి ఉత్తమ ప్రయత్నాలను ప్రోత్సహించారు. జేఈఈ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరు, ఎన్ డి ఏ రాత పరీక్షలో అర్హత సాధించడం ఎన్డీఏపూణేలో ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్గా శిక్షణ పొందుతున్న క్యాడెట్ రామడుగు సిద్ధార్థ ఎస్ ఎస్ బిలో ఉత్తీర్ణత సాధించడం పట్ల వారుఆనందాన్ని వ్యక్తం చేశారు .అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలలో సైనిక్ స్కూల్ రుక్మాపూర్ నుండి గరిష్టంగా 22 మంది క్యాడెట్‌లు సొసైటీలోని అన్ని పాఠశాలల నుండి 169ఉచిత సీట్లు సాధించారని తెలిపారు.. కార్యదర్శి డైనింగ్ హాల్‌లో క్యాడెట్‌లతో అల్పాహారం తిన్నారు . రాబోయే అన్ని పోటీ పరీక్షలలో రాణించాలనే వాగ్దానంతో సానుకూల సిఫార్సులతో ముందుకు రావాలని ప్రోత్స హించారు. ఎల్లప్పుడూ బ్యాకప్ ఆకస్మిక ప్రణాళికతో ప్రత్యామ్నాయ ఎంపికను కలిగి ఉండవలసిన అవసరాన్ని కార్యదర్శి నొక్కి చెప్పారు. పారామిలిటరీ దళాలు, సివిల్ సర్వీసెస్, కస్టమ్స్, రెవెన్యూ వాటికి సిద్ధపడటం వంటి ఎన్ డి ఏ రాత పరీక్షలో విజయం సాధించలేని క్యాడెట్‌లకు అనేక మార్గాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు, యూపీఎస్సీ,,



ఎస్ ఎస్ సి , బ్యాంకింగ్, ఐటీ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా అందుబాటులో ఉన్న అనేక ఇతర ప్రభుత్వ సేవలలో ఎన్డీఏ/ఎస్ ఎస్ బిలో ఉత్తీర్ణత సాధించని సందర్భంలో వారి దృష్టిని వైవిధ్యపరచాలని కార్యదర్శి క్యాడెట్‌లను కోరారు. అన్ని కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి నిర్వహణపై కార్యదర్శి దృష్టి సాధించాలని సూచించారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌ను ప్రత్యేక సంస్థగా అభివృద్ధి చేయడానికి అనేక ముఖ్యమైన అవసరాలు అభ్యర్థనలను కార్య దర్శి అంగీకరించారు, కొంత మంది తల్లి దండ్రులను కూడా కలసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి ఎం. భీమయ్య జెడ్ ఓ ప్రత్యూష,హెడ్ ఆఫీస్ సిబ్బంది శర్మ, కిశోర్ పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే సి రావు ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, ఆర్మీ సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చుక్కారావ్ వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సందర్శించారు ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఉన్న పరిస్థితులను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను అడిగి తెలుసుకున్నారు అగ్రికల్చర్ మార్కెట్ తో పాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూడా వారు పరిశీలించారు ఈ సందర్భంగా రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డివిజన్ అధికారి రజనీకాంత్ మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలాన్ని మార్కెట్ కు కేటాయించాలి

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలో నీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలాన్ని జువాడి చుక్కారావు వ్యవసాయమార్కెట్ కు కేటాయించాలని రైతు మిత్ర ఐక్య సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి నాయకులు గుర్రం రాజశేఖర్ రెడ్డి గుర్రం దేవేందర్ రెడ్డిలు కోరారు ఈ మేరకు వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలము ప్రజలకు అందుబాటులో ఉండదని పేర్కొన్నారు దానిని రద్దుచేసి ఆ రెండు గోదాములను వ్యవసాయ మార్కెట్ కు శాశ్వతంగా కేటాయిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దీనిపై స్పందించి స్థలాన్ని కేటాయించేలా కృషి చేయాలని కోరారు ప్రస్తుతం తాత్కాలిక అవసరాల కోసం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉన్నత అధికారులతో మాట్లాడి రైతులకు సదరుస్థలాన్ని అప్పగించినందుకు ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు దీనినిశాశ్వతంగా మార్కెట్ కమిటీకి అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

చొప్పదండి ప్రభాతవార్త,

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో బంద్ పాటిస్తూ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వ హించారు బందు ప్రశాంతంగా స్వచ్ఛందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతిగౌడ్,ముద్దసాని రంగన్న, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,



చిలుక సంజీవ్, చుప్ప శ్రీనివాస్, పెద్ది రాజేందర్, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, గడమల్ల గంగారం, దొంగరి రమేష్, గన్ను సంతోష్ రెడ్డి, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, మరం శ్రీనివాస్, పాలూరి ప్రసాద్,పెద్ది శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, జహంగీర్, రజాక్, చికట్ల గంగరాజు, అజయ్ బాబు, గంగరాజు, రాజేష్, నూనె చందు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, మచ్చ రమేష్, సంతోష్, కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చొప్పదండి బంద్ విజయవంతం

చొప్పదండి ప్రభాతవార్త,



కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ !!ఆధ్వర్యంలో!! శనివారం చేపట్టిన చొప్ప దండి బంద్ విజయవంతం అయ్యింది. అనంతరం చొప్పదండి పట్టణ పుర వీధుల గుండా జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ కు పట్టణ ప్రజలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాల సంఘీభావంతో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస సుదర్శన్ మాట్లాడుతూ హిందువులపై ఇలాంటి దాడులు మళ్ళీ జరగకుండా ఉండాలంటే దేశ విచ్ఛిన్నకర శక్తుల నుండి కాపాడుకునేందుకు అందరం సంఘటితమై దేశం నుండి తరిమి కొట్టేందుకు అందరం కంకణ బద్ధులై ఉండాలని, ఉగ్రమూకల దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు, చొప్పదండి వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులు, పట్టణ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాణించడంతో వారిని ఘనంగా సన్మానించారు ఈ మేరకు.ద్వితీయ సంవత్సరం లో 983/1000 కె సంజన, 982/1000 సిహెచ్. ప్రణీత,978/1000 కె హర్షిత ను కళాశాల యాజమాన్యం సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ అమెరికా శెట్టి రత్నాకర్ రెడ్డి , ప్రిన్సిపల్ గుండేటి వెంకటరమణ డైరెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్ , వెంగళ హరిప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ మీనాక్షి వైద్యుల నిరసన

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త

ఉగ్రవాదులు హిందువులను హత మార్చడాన్ని నిరసిస్తూ నగరంలోని మీనాక్షి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు తమ నిరసనను తెలిపారు ఈ మేరకు సాయంత్రం ఆస్పత్రి ఆవరణలో జై భారత్ జై జై భారత్ అంటూ అంటూ నినాదాలుచేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు అనంతరం వారు వారి మృతి పట్ల రెండు నిమిషాల మోనాన్ని పాటించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ డాక్టర్ సదానందం హాస్పిటల్ ఇన్చార్జి ఎడ్ల కిషోర్ పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## చొప్పదండిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

చొప్పదండి ప్రభాతవార్త,



శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ తెలిపారు. చొప్పదండి మండల కేంద్రంలో శనివారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదిగా పుర వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు 100 మంది ప్రత్యేక పోలీస్ లు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్,రామడుగు ,గంగాధర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలో చల్మెడ కొవ్వొత్తుల నివాళి

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లా డుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు. కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షి ంచాలన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు, మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.. వారి వెంట సీనియర్ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.



# రోడ్డెక్కిన రైతన్న

**- కొనుగోలులో జాప్యం చేస్తూ నిండా ముంచుతున్నారంటూ ఆరోపణ**

**- రోడ్డుపై ధాన్యం బస్తాలను పోసి, నిప్పుపెట్టిన రైతులు**

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేట మండలంలోని అజ్మీరా తండాలో శనివారం రైతన్నలు రోడ్డెక్కారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జాప్యం చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారంటూ రైతులు ఆగ్రహించారు. రైతన్నలు వెంట తెచ్చిన ధాన్యం బస్తాలు రోడ్డుపై పోసి నిప్పు పెట్టి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న కొనరావుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతన్నలతో సంప్రదింపులు జరిపి, శాంతిపజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే అకాల వర్షాలకు తడిసి ముద్దైపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక ం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్న ధాన్యం తరలించడానికి లారీలు రాక పోవంతో ధాన్యం రాశులు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయని ఆందోళన చెందారు. ఒకవైపు అకాల వర్షంతో నష్టం ఏర్పడితే, మరో వైపు వన్యప్రాణుల బెడదతో నష్టం వాటిల్లడంతో ముందు చూస్తే నుయ్యి, వెనుక చూస్తే గొయ్య అన్నట్లు తయారైంది మా పరిస్థితి వాపోయారు. సమస్యలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమ చేతుల్లో ఏమి లేదని పట్టించుకోవడం లేదని, ఇటు అధికారులు, అటు ప్రభుత్వం పట్టించుకోకపోతే రైతన్నల పరిస్థితి ఏంటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి, రైతులకు మేలు చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించడంతో అక్కడికి చేరుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

## ఫొటో ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదు

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



తంగళ్లపల్లిలో జరిగిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు ఎమ్మెల్యే కెటిఆర్ ఫొటోలు పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లాలో ఏకైక ప్రభుత్వ ప్రతినిధి ఆది శ్రీనివాస్ ఫొటో పెట్టకపోవడం సరైంది కాదని మున్నూరు కాపు సంఘం కొనరావుపేట మండల అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొన్నటికి మొన్న సిరిసిల్ల అపారెల్ పార్క్ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, కెటిఆర్, బండి సంజయ్ ఫొటోలు ప్రొటోకాల్ ప్రకారం లేదని తెలియడంతో అధికారులే ఆ ఫ్లెక్సీని తీసివేశారని, ఇప్పుడు తంగళ్లపల్లిలో జరిగిన భూ భారతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫొటోను ఏర్పాటు చేయకపోవడం పట్ల అధికారుల తీరును ఖండించారు.

## నాంది మహీంద్రా ప్రైడ్ క్లాస్రూమ్ ట్రైనింగ్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నాంది మహీంద్రా ప్రైడ్ క్లాస్రూమ్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డి నేటర్ జి.నీరజ మాట్లా డుతూ 50 మంది విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ ,లైఫ్ స్కిల్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ పై ట్రైనర్ కె.అమూల్య 6 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.ప్రమోద్ కుమార్ ట్రైనింగ్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగంలో పెడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమం ద్వారా ఉద్యోగాన్వేషణ కు ఉపయోగపడే మార్గాలు, రెసుమె ను దృఢంగా తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాలు మొదలైనవి ఎంతో ఉపయోగపడ్డాయని విద్యార్థులు తమ ఫేస్బుక్ లో తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ట్రైనర్ కె.అమూల్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.తత్వాది ప్రమోద్ కుమార్ ,జి.నీరజ, డా.వరప్రసాద, లక్ష్మణ్, గీత, మహేందర్ రెడ్డి, తిరుపతి, తదితర సిబ్బంది, విద్యార్థినులు సన్మానం చేశారు.

## ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్

**వేములవాడ, ప్రభాతవార్త.**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, రాజన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సభ్యులు నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, జక్కుల పద్మ, బూర సరిత ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ

**ప్రభాతవార్త ఎలిగేడు:**

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో భారత పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడంపై శనివారం ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ప్రభుత్వాలు అండగా ఉండాలన్నారు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల సంస్థలపై నిషేధం విధించి వారిని కఠినంగా శిక్షి ంచాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు






## సెస్ ఉద్యోగులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు**

**చందుర్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



సెస్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు, చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లైన్ మెన్ గిరి రాములు 20 సంవత్సరాలు సెస్ సంస్థలో విధులు నిర్వహించి అనారోగ్యంతో మరణించగా ఆయన కుమారుడు విజేందర్ కు అసిస్టెంట్ హెల్పర్ నియామక పత్రాన్ని పొన్నాల శ్రీనివాసరావు శనివారం సెస్ కార్యాలయంలో అందజేశారు, నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్, 1104 యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు యూనియన్ ప్రతినిధులు దేవయ్య, బాబు, రమేష్, శంకరయ్య, తులసి రాం, శివప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా దస్తావేజు లేఖరుల కార్యాలయాలు బంద్

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ వేములవాడ దస్తావేజు లేఖరులు శనివారం రోజున ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించి తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల అధ్యక్షులు చేట్టిపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను అత్యంత దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్య అని భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదని ఇటువంటి ముష్కరులకు కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా బుద్ధి చెప్పాలని మన దేశంలో ఇటువంటి సంఘటనలు మరో మారు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ని అణచివేయాలని భారతీయుల రక్షణకు ప్రతి ఒక్కరం ఐకమత్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, రాజయ్య, కల్లపెల్లి శేఖర్, లింగాల సుదర్శన్, పంపరి నాగరాజు, ఎర్రం సంతోష్ , క్రాంతి, భరత్, జలంధర్, సృజన్, వినయ్, మహేష్, తదితరులు దస్తవీలేఖరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ 16వ వార్డుకు చెందిన బూసి జశ్వాంత్ ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయి మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట తాజా మాజీ కౌన్సిలర్లు కూతురు రాజేష్, కూతురు పద్మ, తోట మల్లికార్జున్ నాయకులు కూతురు శేఖర్, ఏనుగుల రాజేందర్, లైసెట్టి వెంకటి, గంగాధర్, తదితరులు ఉన్నారు.

# సమాజాన్ని విస్మరించి పాలన చేస్తుండ్లు...

**జేఎన్‌టీయూపై మంత్రి ఆలోచన చేయాలే**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**మానిఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్రు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



రామగిరి -ప్రభాతవార్త:

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాజాన్ని విస్మరించి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీకాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచే స్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్షశిభిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చా ల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉంద న్నారు. జేఎన్‌టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనా మకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలల్లో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బం దులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫె స్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విష యాన్ని గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మానిఫెస్టోలో ఒక్కటి కూడా అమలుచేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సి న అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంత్రి ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానిఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మానిఫెస్టోగా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరుగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ హయంలో ఒక్క వంతెన కూడా నిర్మాణం చేయలేదు

**-16నెలలైనా ఓడేడ్ వంతెనకు మరమ్మత్తులు జరగటం లేదు**

**-అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి రిపేర్లు వెంటనే పూర్తి చేయాలి**

**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గం లో గత నలభై సంవత్సరాల నుండి ఒక్క బ్రిడ్జి నిర్మాణం చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఆనాడు పీవీ నర్సింహా రావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వం తెన నిర్మించారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మె ల్యేగా రెండు బ్రిడ్జిలు మంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. అవసరం లేని చోట రూ.300 కోట్లతో బ్రిడ్జిని తీసుకువచ్చారని అన్నారు. ఆ రూ.300కోట్ల నిధులతో మంథని మండలం ఆరెంద మానేరు లేకపోతే అడవిసోమన్‌పల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమన్‌పల్లి బ్రిడ్జి దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరమని, కనీసం మరమ్మ త్తులు చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు.గత 25రోజుల క్రితం మరమ్మత్తు పనులు ప్రారంభించి మధ్యలోనే అపివే యడంతో వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ప్రజల ఇబ్బందులను కూడా పట్టించుకోరా అని ఆయన అన్నారు. సోమన్‌పల్లి బ్రిడ్జికి రిపేరు చేయకపోగ పనులు అవసరం లేనిచోట రూ.300కోట్ల నిధులు వృధా చేస్తున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో మానేరు, గోదావరి, ఆలయాలు, అడవులు, భూములు ఉన్న ఈ నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటి వరకు ప్రణాళిక చెప్పలేదని, ఐదేండ్లలో అభివృద్ధి గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అడవిసోమన్ పల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కన్నవేన శ్రీనివాస్, తగరం శంకర్ లాల్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ఐకానిక్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ భీష్మాచారి

ఓదెల ప్రభాతవార్త:



సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సామాజికసేవ రంగంలో గత పది సంవత్సరాల నుండి నేత్ర అవయవ శరీర దానాలతోపాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించినందుకు పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మచారికి సామాజిక సేవా రంగంలో అవార్డుకు ఎంపిక చేశారు. జగదాంబ శారీస్ ఆధ్వర్యంలో స్టార్ ఐకానిక్ అవార్డును, సీజన్ టు ఏప్రిల్ 27 ఆదివారం ,కొత్తపేట సురభి లైట్ హైదరాబాదులో స్టార్ ఐకాన్ అవార్డు ఇవ్వనున్నట్లు సంస్థ సీఈఓ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ తెలిపారు. కేటగిరిల వారీగా ఫిలిం ఇండస్ట్రీస్, మోడలింగ్, బ్యూటీ, సామాజిక సేవ, స్పోర్ట్స్, సాహిత్యం, గార్మెంట్స్, తదితర కేటగిర్లవారీగా అవార్డ్స్ అందించనున్నారు ఈ అవార్డులను 50 మందికి పైగా ఎంపిక చేసినట్లు తెలిపారు.అవార్డు ఎంపిక పట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,వాసు ,సానా రామకృష్ణారెడ్డి. ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ఓదెల టీం సభ్యులు కొండ్ర వేణు ,క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మేరుగు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, అల్లం సతీష్ బైరి వినోద్, జీడి నవీన్,లు భీష్మ చారి కి అభినందనలు తెలిపినారు.

## అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు విద్య, పౌష్టికాహారం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు విద్య, పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని అంగన్‌వాడీ టీచర్ కైలజ అన్నారు. కాలనీలోని అల్లూరు ఎస్టీ కాలనీ 1లో గల అంగన్‌వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యూకేషన్‌పై శనివారం అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాలు చాలా కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, అంగన్‌వాడీలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలికలు, పిల్లలు, తల్లితండ్రులు అరుణ, లత, రజిత, సునీత పాల్గొన్నారు.

## మ్యాంగో మార్కెట్లో అందుబాటులోకి వే బ్రిడ్జి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

మామిడి రైతులకు వ్యాపారులకు మార్కెట్ కమిటీ మ్యాంగో వే బ్రిడ్జి ఆదివారం నుండి నుండి అందుబాటులోకి అందులో అందుబాటులో ఉంటు న్నదని జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి టి రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరిని ఉచితముగా వారి వాహనా ములను తూకము వేసుకోవచ్చునన్నారు.ఇది కేవలం మామిడి రైతులకు మాత్రమేనని కార్యదర్శి పేర్కొన్నారు

# మంథని వార్త

## తహశిల్దార్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు

మంథని రూరల్, ప్రభాతవార్త:



బదిలీపై మంథని మండలానికి తహసీల్దార్ గా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని యాదవ సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్, కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవే న ఓదెలు యాదవ్, మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు లు పాల్గొన్నారు.

## ముష్కరులను మట్టి కరిపించాలి

**హిందువుల జోలికి వస్తే కబడ్డార్**

**ప్రభుత్వాన్ని కోరిన ముస్లింలు...**

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జామా మసీదులో నమాజ్ చేసిన తర్వాత జామా మజీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో పహల్గాం లో జరిగిన ముష్కరుల దాడులను,టెర్రరిస్టుల పిరికిపంద చర్యను ఖండిస్తూ మండలానికి చెందిన ముస్లిం లు నిరసన తెలిపారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షి ంచాలని, హిందువుల జోలికి మరోసారి రాకుండా బుద్ధి చెప్పాలని వారు ప్రభుత్వాన్నికోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముష్కరులకు ఎలాంటి శిక్ష విధించిన దానికి మద్దతు తెలుపుతూ మేము కూడా భారతీయులమనే నినాదాన్ని వారు ముక్తకంఠంగా తెలియజేశారు. ఇలాంటి కిరాతక పిరికిపంద చర్యలు ఎవరు చేసినా క్షమించరాదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ అధ్యక్షుడు రహీముద్దీన్ ,లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్,షాహిద్ ఉల్లా, షామిం, ఎండి సలీం,మొహిన్, సుభాన్, హఫీసుద్దీన్ ,జవూర్, ఖలీల్,మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ప్రదర్శన



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్ధి స్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**-ఆటల్లో గెలుపు ఓటములు సహజం**
**-ఓడిన వారు గెలుపుకై కృషి చేయాలి**
**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరిక దారుఢ్యాం, స్నేహభావం పెంపొందుతుందనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ ఎస్ కే ఎన్ ఆర్ మైదానంలో శనివారం టీచర్స్ క్రికెట్ లీగ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు విన్నర్ టి సి ఎల్ ఏ టీమ్, రన్నర్ టి సి ఎల్ బి టీమ్ లకు బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం స్నేహభావాన్ని పెంపొందిస్తాయి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారని అన్నారు అత్యధిక సాంకేతికతతో క్రీడ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. క్రీడల ప్రోత్సాహానికి బడ్జెట్లో 500 కోట్లు కేటాయించారని, జగిత్యాల జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నూతన మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని, టి ఆర్ నగర్, జగిత్యాల మున్సిపల్ నూకపల్లి ఏరియాలో ప్రభుత్వ భూమి ఉందని మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. నిత్యం శ్రమ, ఒత్తిడితో ఉండే ఉపాధ్యాయులు పోలీసులు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ నాయకులు దామోదర రావు, ఆడవాల లక్ష్మణ్, తోట మల్లికార్జున్, కూసరి అనిల్, డిష్ జగన్ ,పంబాల రాము, రౌతు గంగాధర్, శ్రీధర్ రావు, గిరి, ప్రభాత్ రంగుమహేష్, ములాసపు మహేష్, ఏనుగుల రాజు, రవిశంకర్ ,జంగిలి శశి పాల్గొన్నారు

## ధర్మపురి వార్త

## మండలంలో బంద్ సంపూర్ణం

ఎండపల్లి, ప్రభాతవార్త:



హిందువులనే లక్ష్యంగా చేస్తూ ఉగ్రమూకలు చేసిన దాడులను ఖండిస్తూ, దాడిలో ప్రాణాలను కోల్పోయిన వారికి నివాళి అర్పిస్తూ శనివారము రోజున హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు మండలంలో తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్ నిర్వాహకులు, స్వచ్ఛందంగా బంద్ పాటించి సంపూర్ణంగా జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు ,బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు హిందూ ఐక్యవేదిక మండల అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్, బిజెవైమ్ మండల అధ్యక్షులు జక్కుల సాగర్ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు దుర్గం రంజిత్, కిసాన్మోర్చ మండల అధ్యక్షులు జిట్టవేని రమేష్ ,మండల ఉపాధ్యక్షులు గోపినవేని గంగాచలం, బిసి మోర్చ మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి సాగర్, మండల కార్యదర్శులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన

ధర్మపురి, ప్రభాతవార్త:



మాస శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహా లింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నమకం చమకం ,మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం, పురుష సూక్తంతో మహా లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

### శ్రమ పట్టుదల క్రమశిక్షణ విజయానికి నాంది: ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

శ్రమ పట్టుదల క్రమశిక్షణ విజయానికి నాంది అని పెద్దపల్లి ఎమ్మెల్యే రమణారావు అన్నారు మండల కేంద్రంలో గల వేద వ్యాస హై స్కూల్ 15వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఖచ్చితంగా వారు విజయం సాధిస్తారని, మన శ్రీరాంపూర్ మండలం నుండి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఈ మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు అలాగే 15 ఏళ్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యానికి సహకరిస్తున్నందుకు వారిని అభినందించారు ఎవరైతే నిజాయితీగా శ్రమిస్తారో వారికి తోడ్పాటు అందిస్తే వారు ఖచ్చితంగా చరిత్ర సృష్టిస్తారని తెలియజేశారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా వేదవ్యాస యాజమాన్యం మరియు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుందని దానికి తల్లిదండ్రుల సహకారం అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపకం అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ,మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి డైరెక్టర్ దివాకర్, ప్రిన్సిపల్



## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్ తండ్రి చెవుల రాజలింగు (డీలర్) రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారు. శనివారం గ్రామం లో అంత్యక్రియలు నిర్వహించగా భౌతిక కాయానికి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ చెవుల రాజలింగు డీలర్ గా ప్రజలకు సేవలు అందించారని ఆయన మరణం చాలా బాధకరమన్నారు. సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఇమ్రాన్ స్మారక గ్రాండ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన రామగుండం ప్రాంతానికి చెందిన నిసార్, ఇమ్రాన్‌ల స్మారకార్థం రామగుండం ప్రాంతానికి చెందిన యువత జెన్‌కో గ్రౌండ్‌లో గ్రాండ్ క్రికెట్ టోర్నమెంట్‌ని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పోచం సహకారంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. 'నిసార్, ఇమ్రాన్ సేవలు మరువలేనివని అన్నారు. వారి స్మరణలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువతకు క్రీడా స్ఫూర్తిని, సమాజం పట్ల బాధ్యతను తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, సతీష్ రెడ్డి, నాయకులు ఈదునూరి చిరంజీవి, సిలివేరు అంజి, సల్మాన్, చోటు, సంజీవ్, బాబర్, మహారాజ్, ఉమర్, షారు, ఆసీఫ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌పిని సందర్శించిన డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి జిడికె సిఎస్‌పిని సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్‌పి నుంచి రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన 2024-25 రవాణా లక్ష్యానికి గాను 1097 రేకుల ద్వారా 134శాతంతో 43లక్షల 63వేల టన్నులు రవాణా చేసేందుకు ఉద్యోగులను అభినందించారు. అనంతరం సిఎస్‌పిలోని అట్లాస్ క్రషర్, సి1 మొద్కలెన పని ప్రదేశాలను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ పనులు చేసుకుంటూ బ్రేక్ డౌన్ జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్య సాధనకు ఉద్యోగులందరూ సహస్టిగా కృషి చేసి, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని అన్నారు. ఎజిఎం ఇఅండ్ఎం దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం గీతేంద్రసింగ్, ఎస్ఇ దాసరి శ్రీనివాస్, చంద్రశేఖర్, డివైఎస్ఇ హరీష్ కుమార్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి బండి మల్లేశం, మెకానికల్ ఫోర్‌మెన్ రాజేందర్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

## ఉగ్రదాడి మృతులకు నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పహల్గాం దాడిలో అమరులైన యాత్రికులకు పార్టీలకు అతీతంగా మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించి గ్రామ కూడలిలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ సందర్శనకు వెళ్లిన పర్యాటకులపై దాడి చేసి ప్రాణాలను బలిగొనడం పిరికి పందల చర్య అని పాకిస్థాన్ ఉగ్ర దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. యావత్ భారతదేశ ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ క్షత గాత్రులు అయిన వారు తొందరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

## కాశ్మీర్‌లో ఉగ్రదాడిపై నిరసన

**కొవ్వొత్తులతో నివాళిఅర్పించిన ప్రజలు**

ఎండపల్లి, ప్రభాతవార్త:



కాశ్మీర్(పహల్గాం) సంఘటనలో చనిపోయిన భారతీయులు వారి ఆత్మకి శాంతి కలగాలనీ మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద, యువత, ప్రజానీకం కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించి. మోనం పాటించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి హేయమైన చర్యగా, అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజారాంపల్లి వ్యాపారస్తులు, ప్రజలు యువత ,పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

**-పక్కాగా భూమి సరిహద్దుల ఏర్పాటు**
**-భూ సమస్యలు త్వరగా పరిష్కారం**
**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భూభారతి చట్టంతో పక్కాగా భూ సరి హద్దుల ఏర్పాటుతోపాటు భూ సమస్యల త్వరగా పరిష్కారం అవుతాయని అలాగే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం. రోజున జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్ జగిత్యాల అర్బన్ , రూరల్ మండలం లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్ అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జగిత్యాల్ రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే భూభారతి

**-చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం**
**-గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



రైతుల భూ సమస్యలు పరిష్కరించి, వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక, కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదన్నారు. భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు. ధరణి లో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. నూతన చట్టంలో మాత్రం రెండం చెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. భూమి సవరణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే, ఆర్డీవో వద్దకు, అక్కడ సంతృప్తి చెందకుంటే., కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని వివరించారు. నూతన చట్టంలో అబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు. ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూకమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహానీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదన్నారు. భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11వేల దరఖాస్తులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భూభారతి చట్టం.. రైతుల చుట్టం: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా వ్యవహరిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ధరణి కారణంగా చెప్పులు అరిగేలా తిరిగినా.. రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ధరణితో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వందల ఎకరాలు తమ పేరిట చేసుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్ లో నాకు కూడా 20 గుంటలు తక్కువ ఉన్నట్లు నమోదు కావడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారు. రైతుల సమస్యను అధిగమించేందుకే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టంతో తహసీల్దార్, ఆర్డీవో వద్దనే సుమారు 80 శాతం భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఈ చట్టంపై అవగాహన పెంచుకొని తోటి వారికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాజు, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

మల్లాపూర్ ప్రభాతవార్త:

అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం కోసమే ప్రభుత్వం భూభారతి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ వన తరపున పుష్పలత తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ భూములను అసైన్డ్ భూములుగా చూపడంతో ఆర్థిక ప్రయోజనం చేకూరడం లేదని అటవీ భూముల సమస్య ఉందని వీటన్నింటి పరిష్కారానికి కలెక్టర్ చొరవ చూపాలని చూపాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని భూభారతి ఆర్ వో ఆర్ చట్టంపై రైతులకు ఆహ్వాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో వీర్ సింగ్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, ఏవో లావణ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పేలాల జలపతి రెడ్డి నరసయ్య బాపురెడ్డి మరిపెల్లి మల్లయ్య బండారి రమేష్ సోమయ్య నర్సారెడ్డి మైపాల్ ఆనంద్ లక్పత్ రెడ్డి అంజిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను
# త్వరితగతిన పూర్తి చేయాలి

**పారిశుద్ధ్య నిర్వహణపై చర్యలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలో
# టి.జి.ఐ.పాస్ అనుమతులు జారీ చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజిఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టి.ఎస్.ఐ పాస్, టి ప్రైడ్ పై సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో టీజిఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 27 ప్రతిపాదనలలో 21 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 6 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి వెంటనే అనుమతులు జారీ చేయాలని అన్నారు. జారీ చేసిన అనుమతులు ఆన్ లైన్ లో ప్రతిభంబిం చేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ ప్రైడ్ పథకం క్రింద మంజూరు చేసిన 42 యూనిట్లు ఫైల్స్ సంపూర్ణ వివరాలు అందించాలని అన్నారు. టీ ప్రేడ్ క్రింద అందించిన ట్రాక్టర్లను గతంలో అక్రమ ఇసుక రవాణాకు వాడుతున్నారని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని అన్నారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా కేసులు ఏ ట్రాక్టర్ల పైన ఉన్నాయ్, వాటికి ట్రీ ప్రైడ్ కింద ఏదైనా సబ్సిడీ ప్రతిపాదన చేశామా పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి.హన్మంత రావు, టిజిఐఐసి జోనల్ మేనేజర్ మహేశ్వర్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ డి.స్వప్న, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# గోదావరిఖనిలో కొవ్వత్తుల ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో హిందూ పర్యాటకులపై ఉగ్రదాడులను జరిపిన దాడిని నిరసిస్తూ, దాడిలో మరణించిన పౌరుల ఆత్మలకు శాంతి చేకూరాలని గోదావరిఖనిలోని తిలక్ నగర్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ కార్పొరేటర్ సోమారపు లావణ్య, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక పాల్గొని మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో 370 ఆర్టికల్ రద్దు తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే పక్కనే ఉన్న పాకిస్తాన్ దుర్బుద్ధితో కాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపి మారణహోమం సృష్టించాలని ప్రయతిస్తున్నారని, కానీ వారి ప్రయత్నాలను భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆరికట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశ రక్షణ కోసం ఎంత దూరం వెళ్లేందుకైనా సిద్ధమని వారు తెలిపారు. బిజెపి తిలక్ నగర్ మండల శాఖ అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, పెద్దపల్లి జిల్లా మాజీ కార్యదర్శి మహావాది రామన్న, మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్, అడ్డూరి రాజేష్, నాయకులు గొడిశెల కమలాకర్, చుక్కల రాములు, గోపగోని రాకేష్, వడ్డెపల్లి సదానందం, వకుళాభరణం కిషోర్, సంగ వినయ్, రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో బాల మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ప్రాజెక్ట్ జనగామ సెక్టార్ బస్టాండ్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బాలమేళా, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సరస్వతి మాట్లాడుతూ 3సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని, ప్రైవేట్ స్కూల్స్ కన్నా మెరుగైన విద్యను అంగన్వాడీ కేంద్రంలోనే అందిస్తామని, పిల్లలు అన్ని రకాలుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి చెందుతారని, పిల్లలతో కేంద్రంలో నేర్పించిన పాటలు, కథలు పిల్లలతో చేయించి చూపారు. పిల్లలు రెడీ చేసిన డ్రాయింగ్ ప్రదర్శించారు. విద్య సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్, ఇతర సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా సంపూర్ణ తదితరులున్నారు.

# లేబర్ కోడుల రద్దుకై పోరాడుదాం

**ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

నాలుగు లేబర్ కోడుల రద్దుకై మే డే పోరాట స్ఫూర్తితో పోరాడుదామని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ ఐఎఫ్‌టియు కార్యాలయంలో 139వ మే డే వాల్ పోస్టర్స్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పోరాటాలకు సిద్ధం కావాలని, 139వ మే డేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల కోసం 139వ మే డే ప్రత్యేకంగా ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు కనక లక్ష్మి ‌ ‌మ్మ, రజిత, లక్ష్మి ‌ ‌మ్మ, రాజేశ్వరీ, జి.శంకరమ్మ, భీమమ్మ, జి.పద్మ, కే.దేవమ్మ, కే.పద్మ, వరలక్ష్మి ‌ ‌మ్మ తదితరులున్నారు.

# నేడు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలి

**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు కర్షకులు, కార్మికులు, వ్యాపారులు, అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని హిందూ సమాజానికి పూర్తి మద్దతును తెలియజేస్తూ విజయవంతం చేయాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. హిందువులమంతా ఒకే కంఠ ధ్వని వినిపిద్దాం అనిచ రామగుండం నియోజకవర్గం సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను హిందూ సమాజం ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు ఆదివారం రోజు స్వచ్ఛంద బంద్ పిలుపునిచ్చారు. ఈ బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కందుల సంధ్యారాణి బంద్ విజయవంతంపై ప్రకటన విడుదల చేశారు.

# సిఐటియు పోరాట ఫలితంగా అభివృద్ధి పనులు

**ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిఐటియు పోరాట ఫలితంగా సింగరేణి యాజమాన్యం అభివృద్ధి పనులు చేపడుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక గోదావరి జలాల కలుషితంతో కార్మికుల కాలనీలకు మురుగు నీరు వస్తుందని, గత మూడు సంవత్సరాల నుంచి పోరాటం నిర్వహిస్తే స్పందించిన యజమాన్యం ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారని, గ్రావిటీ ఫిల్టర్ బెడ్, మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామన్నారు. సింగరేణి ఆసుపత్రులు ఆధునీకరించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను,!! టెక్నీషియన్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పోరాటం నిర్వహించిందని, స్పందించిన యజమాన్యం గోదావరిఖని సింగరేణి ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ చేసే కొత్త పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని, గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం వార్డుల నిర్మాణం జరుగుతుందని, సింగరేణి వ్యాప్తంగా ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని, వ్యాధి నిర్ధారణ పరికరాలను ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ డాక్టర్లను, టెక్నీషియన్లను నియమించాలని కోరుతున్నామన్నారు. హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు నిర్ణయం!! తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. కారుణ్య నియామకాల ద్వారా యంగ్ వర్కర్స్ సంస్థలో రిక్రూట్మెంట్ అవుతున్నారని, వారి పిల్లల చదువుల కోసం సిబిఎస్‌ఈ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ మేరకు యజమాన్యం గోదావరిఖని, 8వ కాలనీలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో సిబిఎస్ఇ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల ప్రతి సమస్యపై నిరంతరం సిఐటియు పోరాటం నిర్వహించి యాజమాన్యంతో చర్చించి, వాటి పరిష్కారం కోసం కృషి జరుగుతుంటే యజమాన్యం, గుర్తింపు సంఘం, ప్రభుత్వ సంఘంగా ఉన్న ప్రాథమిక సంఘంపై పనులన్ని యాజమాన్యంతో చేయిస్తున్నామని, సోషల్ మీడియా ద్వారా పత్రిక ప్రకటన ద్వారా డబ్బాలు కొట్టుకోవడం, కార్మికులను తప్పుదారి పట్టించడం హేయమైన చర్యని వారు తీవ్రంగా ఖండిరచారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరేపల్లి రాజమోళి, మెండే శ్రీనివాస్, తోట నరహరి రావు, సానం రవి, దాసరి సురేష్, ఐ.రమేష్, ఎం.ప్రభాకర్, రాజేందర్, కె.రమేష్, దశరథ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెహల్గాం ఉగ్రదాడి చాలా బాధాకరం

**పెద్దపల్లి జిల్లా చెర్మన్ పుల్లూరి నర్సింగరావు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం, ఈ ఉగ్రవాదుల దాడిని ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్స్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు పుల్లూరి నర్సింగ రావు తీవ్రంగా ఖండిరచారు. ఉగ్ర దాడిలో అమర్కులెన హిందూ పర్యాటకులకు అశ్రు నివాళులర్పించారు. పిరికిపంద్కులెన ఉగ్రవాదులు ఉగ్రరూపం దాల్చి అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఈ దుశ్చర్యను, దీనికి సహకరించే దుష్టశక్తులను అంతమొందించడానికి దేశంలోని హిందువులంతా ఏకమై ఏక తాటిగా నడవాలని కోరారు. దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉందని, ఇలాంటి సమయంలో దేశ ప్రజలంతా సమైక్యంగా నిలబడాలని, ముఖ్యంగా ఈ దాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రారంభించారు. అలాగే కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. కాశ్మీర్‌లో జరిగిన మరణకాండకు కారక్కులెన వారిని కూకటి వేళ్ళతో సహా ఉగ్రవాదులను త్వరగా పట్టుకొని అత్యంత కిరాతకంగా శిక్షించాలని తాము, యావత్ భారతదేశం కోరుకుంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ఇంకెప్పుడు జరగకుండా ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ ఉగ్రవాదులకు అండగా ఉన్న పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కాశ్మీర్ చూడటానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులలో 28 మంది ప్రాణాలు కోల్పోగా అంతే కఠినంగా ప్రభుత్వం ఉగ్రవాదులను మట్టు పెట్టాలని కోరారు.

# జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఘటనకు నల్ల కండువాలతో నిరసన

**పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**

జూలపల్లి,ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఘటనకు నిరసనగా జూలపల్లి మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి,నల్ల కండువాలు ధరించి,నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ భారతదేశం అంటేనే అహింస,శాంతి,స్వేచ్ఛ, సమానత్వానికి చిహ్నాం అని,అలాంటి స్వచ్ఛమైన మన దేశంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రవాదులు భారతదేశం మీద కక్షతో కేవలం హిందువులను టార్గెట్గా చేస్తూ పేర్లు అడిగి మరీ అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని చాలా బాధాకరమైన విషయమని, ఇలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, దీనిపై కఠిన నిర్ణయం తీసుకోవాలని,దానికి మా పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, దేశ రక్షణలో భారతదేశ పౌరులుగా మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని,మరణించిన వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వీసారపు వెంకటేశం,తమ్మడవేణి మల్లేశం,పొలగాని సతీష్,చొప్పరి శేఖర్,కొత్త శ్రీధర్,ర్యాకం భాస్కర్, పూరెల్ల గంగయ్య,చిగురు రవీందర్ రెడ్డి,తొగరు శ్రీనివాస్,మెండ మల్లేశం,బండి రాజిరెడ్డి,మేర శ్రీనివాస్,ఎండి తాజొద్దీన్,మల్లెత్తుల కనుకయ్య,కోరుకంటి సంతోష్, సల్మాన్,వెంకటరమణ, అబ్బుమియ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణ పై సమీక్ష సమావేశం

ప్రభాతవార్త ఎలిగేడు

వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై శనివారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా పైప్ లైన్ లీక్ అయితే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష మంచినీటి నివారణ కోసం మండలానికి లక్ష రూపాయలు మంజూరు చేశారన్నారు గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని సూచించారు ఎండలను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ సిబ్బందిని ఉదయం 6 గంటలకు విధులు నిర్వహించేలా చూడాలన్నారు ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలన్నారు ఇంటి నల్ల బిల్లులు వసూలు చేసి గ్రామపంచాయతీకి ఆదాయం చేకూరేలా చూడాలన్నారు రేషన్ కార్డుల వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేయాలని ఎల్లారీస్ దరఖాస్తుదారులను ఫీజు చెల్లించేలా చరవాణి ద్వారా తెలియజేయాలన్నారు ఈ సమావేశంలో ఎంపీఓ కిరణ్ మిషన్ భగీరథ ఏఈ సంధ్య గ్రిడ్డు ఏఈ శ్రావణి పంచాయతీ కార్యదర్శులు పున్నమయ్య రాచర్ల హరిబాబు సురేష్ అంజలి లలిత శిరీష మహేష్ పాపయ్య శివ మసిరుద్దీన్లతోపాటు అధికారులు పాల్గొన్నారు

# సిఎస్‌పిని సందర్శించిన డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి జిడికె సిఎస్‌పిని సంస్థ ౘడెరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్‌పి నుంచి రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన 2024-25 రవాణా లక్ష్యానికి గాను 1097 రేకుల ద్వారా 134శాతంతో 43లక్షల 63వేల టన్నులు రవాణా చేసేందుకు ఉద్యోగులను అభినందించారు. అనంతరం సిఎస్‌పిలోని అట్లాస్ క్రషర్, సి1 మొద్కులెన పని ప్రదేశాలను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు మెయింటెనెన్స్ పనులు చేసుకుంటూ బ్రేక్ డౌన్ జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ౘడెరెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష ్య సాధనకు ఉద్యోగులందరూ సహస్టిగా కృషి చేసి, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఇఅండ్ఎం దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం గీతేంద్రసింగ్, ఎస్ఇ దాసరి శ్రీనివాస్, చంద్రశేఖర్, డివైఎస్ఇ హరీష్ కుమార్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి బండి మల్లేశం, మెకానికల్ ఫోర్‌మెన్ రాజేందర్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

## ఉగ్రవాద పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలి

జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పహెల్గాం మృతులకు నివాళి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలుచేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుదులైన అమాయక యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్య కైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భీమనాతిని ఉమాదేవి, మీనాక్షి , సింగం పద్మ, మాధవి, లక్ష్మి , మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఇందిర మహిళా శక్తి పథకం :ఎమ్మెల్యే



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల ప్రభుత్వ పాఠశాలల్లో డ్రెసులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకే ఇవ్వడం ఆనందదాయకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పలు సంక్షేమ పథకాలు అందిస్తు వారి అభివృద్ధి కి బాటలు వేయడం జరుగుతుందని జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళా సంఘాలకు ఆర్.టి. సి. బస్సులు ఇవ్వడం సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా బ్యాంక్ లింకేజి రుణాలు అందివ్వడం జరుగుతుందని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టల్ చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకి ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదిగేలా చేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని వారికి జత సరిపడేలా కుట్టి ఇవ్వాలని సంఘాల సభ్యులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఎపిఎం వి. గంగాధర్ సి. సి.లు, పి. గంగారం బి. రవీందర్, బి. మరియా పి. విద్యాసాగర్ జి. శ్రీనివాస్ రూరల్ అర్బన్ మండలాల సమాఖ్య అధ్యక్షురాల్లు మారు. సత్తవ్వ, దేవేని. గంగజాల అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్ళు, వి.ఓ. ఏ. లు సిబ్బంది తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 15 వార్డు కి చెందిన రామిడి నర్సయ్య కొడుకు మల్లేష్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంట నాయకులు తోట మల్లికార్జున్ ,కుసరి అనిల్,ఏనుగులరాజు,రమేష్, మల్లయ్య,రామిడిరాజు,నీలి శేఖర్, కే.రాజు, రవి,రామిడి

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పహెల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలుచేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుదులైన అమాయక యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్య కైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బిరుదుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇంచార్జ్ దివాకర్, కో ఇన్చార్జ్ పోడేటి సునీల్ రూరల్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, జీవన్, బొల్లారం గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డా.విజయ్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ నాయకులు సుమన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం టి.ఆర్ నగర్ 47వ వార్డు చెందిన బిఆర్ఎస్ యూత్ కార్యదర్శి కోటగిరి సుమన్ తల్లి ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరగగా శనివారం వారి నివాసంలో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ వెంట మైల రాజు, వెంకటేష్, రజియా, నజీమా తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీ కి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి మంజూరైన చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు దావా సురేష్, జగిత్యాల పట్టణ మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతుకు భూ భద్రత కల్పించేందుకు భూభారతి చట్టం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని, గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాదా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లలో సాదా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండిరచిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్‌లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు.!! అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మన పల్లి గ్రామానికి చెందిన లబ్ధి దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధి దారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజ య్య , రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు రిమాండ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం పోచమ్మ వాడ లో గత రెండు రోజుల క్రితం జరిగిన వరకట్న వేధింపుల హత్య కేసులో నిందితులు అయిన గంగాధరి తిరుపతి అతని తల్లిదండ్రులు గంగాధరి అమ్మాయి ,గంగాధరీ మల్లేశం అను ముగ్గురు నిందితులను జగిత్యాల ఎస్డిపిఓ శ్రీ డి. రఘు చందర్ శనివారం రిమాండ్ చేసి నిందితులను కరీంనగర్ జైలుకు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.వేణుగోపాల్ తెలిపారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బసవేశ్వర జయంతి రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు జగదీశ్వర్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బసవేశ్వర జయంతి కమిటీ సభ్యుడిగా కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది కమిటీ అధ్యక్షుడి నియామక పత్రాన్ని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి చేతుల మీదుగా జగదీశ్వర్ అందుకున్నారు.

# ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

**భారత్ సురక్ష సమితి నాయకులు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రపంచ పటంలో పాకిస్థాన్ నీ లేకుండా చెయ్యాలి అని భారత్ సురక్ష సమితి నాయకులు పేర్కొన్నారు.శనివారం జగిత్యాల పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు చేస్తోంది. పాక్ కనుమరుగు అయ్యే రోజు చాల దగ్గర్లోనే ఉందని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో హింస చోటు చేసుకోవడానికి పాకిస్థాన్ కారణం అని ఆరోపించారు.అయితే నిత్యం పాక్ మాకు ఏమీ తెలీదు, మేము అమాయకులం అని ప్రపంచాన్ని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నదని, ప్రపంచ దేశాలు మాత్రం పాక్ ఆడుతున్న నాటకాలను చూస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీ నదం, చిట్లా గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమళ్ళా, వేముల దేవరజమ్, బండారి మల్లికార్జున్, బాషెట్టి దుబ్బారజం, కొత్తకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ గతిని మార్చే రజితోత్సవం

కాంగ్రెస్ పాలనకు చరమ గీతం

మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

రజితోత్సవ సభ తెలంగాణ గతిని మార్చేస్తుందని సీనియర్ బిఆర్ఎస్ నాయకులుమాజీ జడ్పిటిసి వంగ రవీందర్ జోష్యం చెప్పారు. శనివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే రజితోత్సవ సభ నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ ప్రజల కష్టాలను కడతేర్చేందుకు రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిచేందుకు కెసిఆర్ కృషి ఉందని కొనియాడారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కెసిఆర్ వైఖరి ప్రకటించాలి

## -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు గురించి కేసీఆర్ స్పష్టమైన వైఖరి తెలియజేయాలనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ మాట్లాతెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు రాష్ట్రం కొరకు ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని, కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు కొట్లాడినటువంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారులకు ఉందన్నారు. ఉద్యమకారులు టిఆర్ఎస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని ఉద్యమం ఉదృత్వం చేస్తున్నటువంటి సందర్భంలో ఈ కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. తద్వారా తెలంగాణ ఉద్యమకారుల ఆర్థిక స్థితిగతులపై సామాజిక జీవితాలపై ప్రభావం పడిందని,గత ఏడు సంవత్సరాలుగా రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని శంకర్ వివరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం పొందుపరచాలని కోరామని, కానీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు తమ యొక్క వైఖరి తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే సభలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని గమనించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కేసీఆర్ వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా పక్షానశంకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు,వైస్ చైర్మన్ రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సీక్రెటరీ అరుముల్ల ఉమేందర్ పరకాల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో అభివృద్ధి శూన్యం

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బి ఆర్ ఎస్ తమ పదేళ్ల పరిపాలనలో ఉద్యమం పేరుతో దోచుకున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు.శనివారం వరంగల్ లోని ఒక ప్రైవేట్ వేడుకల మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బి ఆర్ ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదని వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.గప్పలు కొట్టే పిట్టలదొర మళ్లీ వస్తున్నాదని ఓరుగల్లు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటని అన్నారు.వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు.

# బల్దియా ఛాంబర్ లలో వసతులను పునరుద్ధరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బల్దియా ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని పాత భవనం లోగల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు నీటి సరఫరా ను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానం లో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంధ సమస్యల ను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి జేఏఓ లు సరిత జగదీశ్వరి సూపరిండెంట్ రావుల ఆనంద్ ఏఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల గడ్డ వరంగల్ అడ్డ

**శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు...**

ప్రభతవార్త ఎల్కతుర్తి

సభా స్థలాన్ని పరిశీలనకు విచ్చేసిన హనుమకొండ జిల్లా అధ్యక్షుల దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రెస్ మీట్ లో పాల్గొనిఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వరంగల్ అంటే ఉద్యమాల గడ్డ తెలంగాణ అడ్డ ఎలుకతుర్తిలో 25 సంవత్సరాల పండుగను ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు. తెలంగాణ రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ . కల్యాణ లక్షి ్మ పథకం ఇచ్చింది కేసీఆర్ అని మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయి.కొత్త పథకాలు అమలు చేయలేకపోతున్న అసమర్థుల ప్రభుత్వం అన్నారు . కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టి ంది 100 రోజుల్లో పథకాలు అన్ని అమలు చేస్తామని దొంగ హామీలు ఇచ్చి 15 నెలలు గడిచినా కూడా అమలు చేయకుండా మొద్దు నిద్ర పోతుందని ద్వాజమెత్తారు. కొన్ని పథకాలు అరకొర అమలు చేసి చేతులు దులు పుకుందని అన్నారు కాంగ్రెస్ మాటల ప్రభుత్వంగా మారిందని ప్రభుత్వం కాదు ఈ గులాబీ పండుగకు రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలని కోరుతున్నాను అని అన్నారు లక్షలాదిమంది రాబోతున్న ఈ సభకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము ఆరు నూరైనా నూరు ఆరైనా మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు వాలంటీర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ గ్జామ్ కాకుండా చూసుకోని సక్సెస్ అయ్యే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త చూసుకొని సభా వేదికకు సరైన టైంలో రావాలని సూచించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించి మహిళలకు పురుషులకు టాయిలెట్ సౌకర్యం ఎమర్జెన్సీ తాత్కాలిక అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా రజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారుఅనంతరం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య సాతూరి చంద్రమోళి కుర్ర సాంబమూర్తి గౌడ్ వేముల సమ్మయ్య ప్రేమ్ సాగర్ రావు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు బోయినపల్లి రాజేశ్వరరావు హింగే భాస్కర్ రాజేశ్వరరావు బోల్ల శీను చిట్టి గౌడ్ మాజీ ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు డెంగు రమేష్ దుగ్యాన్ని సమ్మయ్య మాజీ ఎంపిటిసి చెవుల కొమురయ్య బొంకురి కార్తీక్ నవీన్ సందెల నరేష్ అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకురి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రమ పాల్గొన్నారు